స్థాపితము 1925 రిజిస్టర్డునెం A— 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 19 : : హైదరాబాద్, శుక్రవారం 20-1-1961 : : 4 పేజీలు; 7 నయాపైసలు

పాకిస్తాన్ క్రికెట్‌జట్టు రాక

హైదరాబాద్, జనవరి 19

నేటి మధ్యాహ్నం మద్రాస్‌నుండి పాకిస్తాన్ క్రికెట్ టీము హైదరాబాద్‌కు వచ్చినది. బేగంపేట విమానాశ్రయంలో పాకిస్తాన్ టీముకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. కె. గురుస్వామి, కార్యదర్శి గులామ్‌అహ్మద్ భారత్ చంద్‌ఖన్నా తరితర క్రికెట్ క్రీడాభిమానులు స్వాగతం చెప్పారు. ఈనెల 21, 22, 23 తేదీలలో ఫతేమైదాన్‌లో గోపీనాథ్ నాయకత్వంలోగల దక్షిణ మండల క్రికెట్ టీముతో పాకిస్తాన్ టీము ఆడగలదు

వెనుకబడిన తరగతులకు స్కాలర్‌షిప్‌లు

హైదరాబాద్, జనవరి 19; "ఇతర వెనుకబడిన తరగతుల" విద్యార్థులకై స్కాలర్‌షిప్‌ల మొత్తాన్ని పెంచివలసినదిగా కేంద్రప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరదలుస్తున్నది.

ఈతరగతుల విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లకై రు 1329200 ప్రత్యేకించబడినవి. ఈమొత్తాన్ని పెంపొందించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరగలదు. హరిజన విద్యార్థులకు రు.74.700 షెడ్యూల్డు తెగలకు రు. 49200 ప్రభుత్వం ప్రత్యేకించింది. జనవరి 22 న ఢిల్లీకి సాంఘిక సంక్షేమ మంత్రిని చెళ్ళగలదు కావునఅప్పుడు వారు ఈవిషయం కేంద్రానికి నివేదించగలరు.

కృష్ణా గోదావరి నదీజలాల వివాదంపై మహారాష్ట్ర ధోరణి

సంప్రదింపులు లేదా సుప్రీం కోర్టు ద్వారా పరిష్కారం

మహారాష్ట్ర ముఖ్యమంత్రి చ్యవన్ సూచన

నాగపూర్, జన 19

గోదావరీ-కృష్ణా జలాలపై ఆంధ్ర- మైసూర్ రాష్ట్రాలతో ఏర్పడినవివాదంలో మహారాష్ట్ర ప్రభుత్వం కనిష్ఠ ప్రమాణంగా ఈ మూడు రాష్ట్రాల ప్రతినిధులు కలిసి సంప్రదించడమో లేక గరిష్ఠ స్థాయిలో సుప్రీం కోర్టుకు ఈ వివాదాన్ని నివేదించడమో కోరుతున్నదని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చ్యవన్ స్పష్టంచేశారు.

తమ ప్రభుత్వ విధానం ఈ వివాదంలో స్పష్టంగానేఉన్నదని పై రెండు పద్ధతులను శ్రీ చ్యవన్ పేర్కొన్నారు. ఈ రెంటిలో ఏ విధంగా నంచే అతిరుగా తాము వివాదాన్ని పరిష్కరించుకో దలుస్తున్నామన్నారుపీరు

నాగపూర్‌లో మూడు మాసాల పాటు మహారాష్ట్ర మంత్రిమండలి పని చేసిన మీదట పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ నాగపూర్‌లో ప్రభుత్వం ఇన్నాళ్ళు పనిచేసి విదర్భమహారాష్ట్ర సమస్యల బాగా అవగాహన చేసుకున్నదన్నారు. అధికార వికేంద్రీకరణ దృష్ట్యా ప్రాంతీయ కమిషనర్లకు తాము అధికారాలు ఇవ్వడానికి తగు చర్యల తీసుకుంటున్నామన్నారు.

పంజాబీసూబా ఉద్యమ ఢిల్లీ నాయకుడు

పోలీస్ కైవసం కాకుండ సహచరుల నిరోధం

న్యూఢిల్లీ, జన 19

పంజాబీసూబా ఉద్యమ ఢిల్లీకేంద్ర మాజీ నియంత సర్దార్ రాచ్‌పాల్ సింగు నిన్న పోలీస్ స్వాధీన మౌచున్నట్లు ప్రకటించియుండెను. కాని అతనిని బలపరచుచారు చాలమంది గురుద్వార్‌లో కూడి అతనిని పోలీస్ వశంకాకుండా నిరోధించారు. రాచ్‌పాల్ సింగ్ యీవిధంగా ప్రకటించి పోలీసు స్వాధీనంకాకుండుట్కి ఇది 2 వ పర్యాయం. జూన్ 12న అకాలి ఉద్యమారంభంనుండి గురుద్వార్‌లో రక్షణ పొందుచున్న రాచ్‌పాల్ సింగును నిర్బంధించుటకు పోలీసు ప్రయత్నిస్తున్నది. అతనిపై దాదాపు 200 అభియోగము లున్నవట.

10 రోజులక్రితం మాస్టర్ తారా సింగ్ ఒకప్రకటనచేస్తూ సూబా ఉద్యమం విరమింపబడిందని గురుద్వార్ నుండి బందరు కడలాలని పేర్కొన్నారు. కాని ఇచటి అకాలీలు ఇంతవరకు గురుద్వార్ నుండి మాత్రం బయటికి రావటంలేదు.

పురపాలకసంఘ స్టాండింగ్ కమిటీ

రద్దుపరచు నుద్దేశంతో ప్రభుత్వ నోటీస్

హైదరాబాద్, జన 19

పురపాలకసంఘ స్టాండింగ్ కమిటి ఎన్నికలు సక్రమంగా నిర్వహింప బడనందున కమిటిని రద్దుపరచు ఉద్దేశంతో రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన నోటీస్‌ను చర్చించుటకు జనవరి27న సాయంత్రం 4గంటలకు హైదరాబాద్ పురపాలక సంఘంప్రత్యేకసమావేశం యేర్పాటు చేయబడినది.

పురపాలకసంఘాధ్యక్షుల నిర్ణయ ప్రకారం స్టాండింగ్ కమిటీ చేతులెత్తు పద్ధతిలో ఎన్నుకోబడినవిషయం పాఠకులకు విదితమే. ఎన్నిక రహస్య బ్యాలెట్ పద్ధతిలో జరుగవలసియుండగా సంఘాధ్యక్షులు చేతులెత్తు పద్ధతిలో నిర్వహించారు. ఈపద్ధతినే పురపాలకసంఘ కాంగ్రెస్ పక్ష నాయకుడు శ్రీ. కాంతారావ్ నిర్ధంచేసిన 16గురు అభ్యర్థులుగల పానెల్ ఎన్నుకోబడింది.

బహిరంగసభలో పాకిస్థాన్ అనుకూల నినాదాలు

గందరగోళ పరిస్థితి కల్పించబడిన వైనం

మద్రాస్, జనవరి 19

తమిళనాడు ముస్లింకన్వెన్షన్ అధ్యర్యంలో జరిగిన బహిరంగసభలో దాదాపు 50 మంది ముస్లింలీగ్ అభిమానులు పాకిస్థాన్ జిందాబాద్ ముస్లింలీగ్ జిందాబాద్ అనే నినాదాలుచేసి గందరగోళ పరిస్థితిని సృష్టించారు. జనాబ్ కె.ఎ.సుల్తాన్ మొహియొద్దీన్ ప్రసంగించకుండా గోలచేసి అంతరాయాన్ని కల్గించారు. ఈతను ముస్లింలీగ్‌ను భారతదేశంలో పంచమాంగ దళంగా వ్యవహరిస్తున్నదని విమర్శించగా పైగందరగోళంసృష్టించబడినది.

శ్రీ అజయ ఘోష్

నేడే నగరానికి రాక

హైదరాబాద్, జనవరి 19

ఈ నెల 21 వ తేదీన భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి అజయ ఘోష్ హైదరాబాద్‌కు వస్తున్నారు ఈ నెల 21, 22, 23, తేదీలలో ఇక్కడ జరిగే ఆంధ్రకమ్యూనిస్టుపార్టీ సమావేశాలలో వీరు పాల్గొంటారు. నికింద్రాబాద్‌లో 22 వ తేదీ సాయంత్రం 6 గంటలకు బహిరంగసభలో ప్రసంగిస్తారు 23 వ తేదీన ఢిల్లీ వెళ్ళుతారు.

లుముంబాను విడుదల చేయించాలని డిమాండు

సమితి కార్యదర్శికి సోవియట్ ప్రతినిధి అభ్యర్థన

మాస్కో, జనవరి 19

ఐక్యరాజ్య సమితిలోని సోవియట్ ప్రతినిధి జోరిన్ బందీగా ఉన్న కాంగో ప్రధాని లుముంబాను వెంటనే విడుదల చేయించుటకు తగు చర్యల తీసుకొనవలసినదిగా సమితి ప్రధాన కార్యదర్శి హామర్ షెల్డును కోరారు.

నిన్న హామర్ షెల్డును కలసినప్పుడు జోరిన్ ఈ విధంగా కోరాడు. జోరిన్ లుముంబా ఆతని ఇద్దరు సహచరులు కటాంగాలోని రైస్ విల్లె నుండి ఎలిజబత్ విల్లెకు మార్చబడటంపై గూడా ఆక్షేపణ తెలిపారు.

లుముంబాపై హింస

ఎలిజబత్‌విల్లి, జన 19

ఈవారం తొలిరోజుల్లో రైస్‌విల్లె నుండి ఎలిజబత్‌విల్లెకు లుముంబా మార్చబడినప్పుడు సైనికులు లుముంబాను బాగా హింసించారట. విమానంలో లుముంబా హింసింపబడుతున్న ఒకసమయంలో పైలెట్ జోక్యం కల్గించుకొని ఆపవలసి వచ్చినదట.

రు. 500 బహుమానం

త్రివేంద్రమ్, జనవరి 19

గత సంవత్సరం మలబార్ ప్రాంతంలో వివాహం చేసుకున్న బ్రాహ్మణ బాలిక గిరిజన యువకునికి రు. 500 ఇవ్వడానికి కేరళ ప్రభుత్వ హరిజన సంక్షేమశాఖ ఒక ప్రతిపాదనను ఆమోదించినది.

తాండూర్ తాలుకాలో 13 గ్రామ పంచాయత్ ఎన్నికలపూర్తి

హైదరాబాద్, జన 19

తాండూర్ తాలూకా హైదరాబాద్ జిల్లాలలోని 16 గ్రామపంచాయతీలలో పదమూడింటికి ఎన్నికలు పూర్తిఅయినవి. పది పంచాయతీలకు సభ్యులు పోటీలేకుండానే ఎన్నికయినారు. మిగతామూడు పంచాయతీలకు పోలింగ్ జరిగింది. ఈ తాలూకాలోని విశేషమేమంటే గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ బలపరచిన అభ్యర్థులే పోటీచేస్తున్నారు ఎన్నికలరంగంలో మరేపార్టీలేదు. కాంగ్రెస్‌లోని భిన్నవర్గాలే తమలో తాము పోటీపడుతున్నవి

నోల్లా పంచాయత్‌కు ముగ్గురు పోటీలేకుండా ఎన్నికయినారు. మిగతా మూడు స్థానాలకు తాండూర్ పంచాయత్‌సమితి అధ్యక్షులు ఎం. మానిక్ రావు బలపరచిన అభ్యర్థులు ఓడిపోయారు. కంకరరాళ్ళ కార్మికనాయకులు వీరిని ఓడించారు. ఓడిపోయినవారిలో సర్‌పంచ్ దిగంబర్ రావుకలరు. జంతపల్లి పంచాయత్ యొక్క అయిదు స్థానాలకు పోటీ జరిగింది. దీనియొక్క మిగతా మూడుస్థానాలకు ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. తాలూకాకాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు గెలిచారు. గంగుర్తి పంచాయత్‌కుగూడా తాలూకా కాంగ్రెస్ గ్రూపు విజయాన్ని సాధించినది. పెద్దమల్,దూలాల పంచాయత్‌లకు ఎన్నికలు జరుగాల్సిఉన్నది

జ్యోతిర్వేదసంసత్ సమావేశం

1961 జనవరి22 ఆదివారము ఉదయం 10 గంటలకు శ్రీ డి. వి. దీక్షితుల (మైలారుగడ్డ) భవనములో శ్రీమదాచార్య రఘునాథచక్రవర్తి అధ్యక్షతన జరుగును శ్రీశ్రీశ్రీమజ్జగద్గురుశృంగేరి పీఠాధిపతుల ఆస్థాన పంచాంగ కర్తలు సంసత్‌కు వ్రాసిన లేఖలపై చర్చజరుగును.

4 దక్షిణరాష్ట్రాల వైద్యులకుఒకేవిధమైనస్కేళ్లు

ఆరోగ్య మంత్రులచే పరిశీలక సంఘ నియామకం

త్రివేంద్రం, జన 19

తిరుపతిలో రెండు రోజుల పాటు సాగిన దక్షిణ ప్రాంతీయ ఆరోగ్య మంత్రుల సమావేశం మొన్న సమాప్తమైంది.

సమావేశానంతరం ఇచటికి తిరిగి వచ్చిన కేరళఆరోగ్యమంత్రి శ్రీవి.కే. వెలప్పన్ విలేఖరులతో మాట్లాడుచు అన్ని రాష్ట్రాలందు వైద్యులకుసమాన వేతనములు కలిగించు ఆవకాశాలను పరిశీలించుటకు తిరుపతి సమావేశం ఒకసంఘాన్ని యేర్పాటు చేసిందని, ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ డైరెక్టర్ మేజర్ కె ఎస్.రావు సంఘ కార్యదర్శిగా వ్యవహరిస్తారని, దక్షిణ ప్రాంతమందలి 4 గురు ఆరోగ్య శాఖ కార్యదర్శులు సంఘసభ్యులుగా నియమింపబడినారని, సంఘము తన నివేదికను ఏప్రిల్ 15 వరకు సమర్పించుటకు కోరబడిందని తెలిపారు.

మద్రాస్, మైసూర్, కేరళ, ఆంధ్రప్రదేశ్,ఆరోగ్యమంత్రులు సమావేశమగుట ఇదే మొదటి పర్యాయం. ఇట్టిసమావేశాలు ముందుముందుకూడ నిర్వహింపబడతాయట.

అంటువ్యాధుల నివారణ, కుటుంబ నియంత్రణ, వైద్య కళాశాలలందు ఉన్నతవిద్య అను విషయాలపై తిరుపతి సమావేశంలో చర్చించబడినది. నాలుగు రాష్ట్రాలు యీ విషయాలందు పరస్పర సహకారంతో కృషి చేయుటకు సంకల్పించినటు శ్రీ వేలప్పన్ చెప్పారు.

గ్రేటర్ హైదరాబాద్ ఇండ్ల కిరాయాదార్ల సంఘం

హైదరాబాద్, జనవరి 19

గ్రేటర్ హైదరాబాద్ ఇండ్ల కిరాయాదార్ల సంఘం నేడు సమావేశమై అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలపై హౌజింగ్‌బోర్డు సముచిత నిర్ణయాల తీసుకొనకున్నచో ఆందోళనను ప్రారంభించ నిశ్చయించినది. ఈసమావేశంలో అగపూరా,మల్లెపల్లి, నెహ్రూనగర్, మొగల్‌పురా సి. ఐ. బి. ఇండ్ల కిరాయాదారులు పాల్గొన్నారు. ఈ సంఘం ముఖ్యమంత్రి వర్గకు ఒక ప్రతినిధి వర్గాన్ని పంప నిర్ణయించినది.

దేశ సమస్యలకు పరిష్కారం

ఆచార్య భావే సూచన

మేఘాదేవ్ రా. జన 19

భూదానం గ్రామోద్యోగం గ్రామ పరిశ్రమలు నయీ తాలిమి (బేసిక్ విద్య) శాంతిసేనవల్ల మనదేశం ఎదుర్కొంటున్న వ్యక్తిగతసమస్యల అన్నింటిని పరిష్కరించి వేయ వచ్చునని ఆచార్య వినోబాభావే ఇక్కడ సూచించారు.

నార్కెట్‌పల్లి-భోనగిరిరోడ్డుపై లారీ ప్రమాదం

ముగ్గురి మృతి 8 మందికి గాయాలు

హైదరాబాద్, జనవరి 19

నార్కెట్‌పల్లి- భోనగిరి రోడ్డు పై నిన్న జరిగిన ప్రమాదంలో ముగ్గురు మరణించారు. మరో ఎనిమిదిమందికి తీవ్రంగా గాయాలు తగిలాయి.

ఆముదాల బస్తాల తీసుకొని ఒక లారీ ఈ రోడ్డుపై వెళ్ళుతుండగా దీని ముందుకు 8 సంవత్సరాల పిల్లవాడు వచ్చాడు. లారీ తాకిడికి వెంటనే మరణించాడు. ఈ పిల్లవాణ్ణి కాపాడబోగా లారీ డ్రైవరు స్టీరింగ్ వీల్ కంట్రోలు తప్పి లారీ రోడ్డు పక్కగల చెట్లకు గుద్దుకున్నది. లారీపైగల సంచులమీద కూర్చున్న వ్యక్తి చెట్టు కొమ్మలు కొట్టుకొని చచ్చాడు తన సీటు మరియు స్టీరింగ్ వీల్ మధ్య ఇరుక్కొని డ్రైవరు మరణించాడు. గాయపడినవారిలో లారీ క్లీనర్ గూడా ఉన్నాడు.

నేపాల్‌లో త్వరలో రాజకీయ తుఫాను

అవకాశాలు లేకపోలేవని జనరల్ సుబర్నా ప్రకటన

కలకత్తా, జనవరి 19

ప్రస్తుతము నేపాల్‌లోనున్న శాంతి "తుఫానుకు పూర్వముండు తోకొట్టు" వలె అశాశ్వతమైనదని రద్దుపరచబడిన కొయిరాలా మంత్రివర్గ ముందలి ఉపప్రధాని మేజర్ జనరల్ సుబర్నామ్‌షమ్‌షేర్ జంగ్‌బహద్దర్ రాణా నేడుచటప్రకటించారు. రాజుకు తదితరులకు ప్రస్తుతం దేశంలో శాంతి గోచరించుచున్నా కాంగ్రెసంచపరిస్థితి అనుబట్టిచూస్తే యేదేశ అభివృద్ధి గడియారము నైనా వెనకకు త్రిప్పుటకు సాధ్యమని తేలుచుందని ఒక విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుచు జనరల్ సుబర్నా అన్నారు.

పోలీస్ కాల్పుల్లో నల్గురి మృతి

బుర్దువాన్, జన 19

కాల్నా సబ్‌డివిజన్‌లోని సోనరాంగాలో ఉద్రిక్త ప్రజా సమూహంపై పోలీసులు కాల్పులు జరుపగా నల్గురు చనిపోయారు ఇద్దరు గాయపడినారు.

దొంగిలించబడిన వడ్లను వశంచేసుకోడానికి వెళ్లగా ప్రజలు పోలీసులపై ఆయుధాలతో తిరుగబడినారని అందువల్ల కాల్పులు జరపారని చెప్పబడుతున్నది.

చైనాతో సంబంధం త్రెంచుకోవాలి

హిందూమహాసభాధ్యక్షుని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 19

కాశ్మీర్‌ను పాకిస్తాన్ భూభాగంగా గర్తిస్తు సరిహద్దు విషయమై పాకిస్తాన్‌తో చైనా చర్చించ నిశ్చయించుకొన్నందున భారతదేశం చైనా గుర్తింపును ఉపసంహరించుకోవాలని అఖిల భారత హిందూమహాసభాధ్యక్షులు శ్రీ వి. జి దేశ్‌పాండే నిన్నొక ప్రకటనలో కోరారు.

భారతదేశం చైనాతో రాయబార సంబంధాలను త్రెంచుకొని ఫో. రోమ్ సా ప్రభుత్వము గురించాలని అంతర్జాతీయ సమితిలో చైనా దేశమునకు స్థానం కల్పించు ప్రయత్నం కూడ విరమించుకోవాలని శ్రీ దేశ్పాండే పై ప్రకటనలో కాంక్షించారు.

చైనా-బర్మా పశ్చిమ సరిహద్దు వివాదం

ఇండియా ఆక్షేపణపై చర్చించేందుకు ఢిల్లీవెళ్ళాల్సిన అవసరంలేదని ఉను ప్రకటన

రంగూన్, జనవరి 19

చైనా-బర్మా పశ్చిమ సరిహద్దును కొంత భారత భూభాగం మీదుగా నిర్ణయించుకున్నారని ఈ మధ్య భారత ప్రభుత్వం తెలిపిన ఆక్షేపణపై చర్చించేందుకు తాము భారతదేశం వెళ్ళవలసిన అవసరం లేదని బర్మా ప్రధాని ఉను గతరాత్రి తెలిపినారు.

అరకాన్ నుండి ఇక్కడికి తిరిగి వచ్చిన బర్మా ప్రధానిని పత్రికా ప్రతినిధులు కలుసుకోగా పై విధంగా అన్నారు. చైనా-భారతదేశాలు తమ సరిహద్దు వివాదాన్ని పరిష్కరించుకున్నప్పుడు ఈ అంశం ఆలోచింపబడగలదని వీరు వివరించారు.

మక్‌మోహన్ రేఖపై ఇండియా, చైనా, బర్మాదేశాల సరిహద్దు మీద భారత భూభాగంలోని 8మైళ్ళ లోపుగల దిపుక్ కనుమ చైనా-బర్మా సరిహద్దు ఎల్లలలోకి తేలడిందని ఈ విధంగా ఎనిమిదిమైళ్ళ మేరకు భారత భూభాగం తమదిగా ఇని క్లెయిమ్ చేస్తున్నాయని తెలుస్తున్నది. రంగూన్‌లోని భారత రాయబారి ఆర్. ఎన్. మణి ఈ సరిహద్దు వివాదంపై బర్మా ప్రధానితో మాట్లాడారు.

రాష్ట్ర ప్రభుత్వ సీనియరు అధికారి తాత్కాలిక తొలిగింపు

హైదరాబాద్, జన 19

ప్రభుత్వ షేర్ల విక్రయించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి తప్పుడుసలహాలిచ్చినందుకుగాను ఆంధ్రప్రదేశ్ సీనియర్ అధికారి డిపార్టుమెంట్ విచారణ జరిగే వరకు ఉద్యోగం నుండి సస్పెండ్ చేయబడినాడని తెలుస్తున్నది.

1955 నవంబరు నెలలో ఒక స్టాక్ బ్రోకర్‌కు పూర్వ హైదరాబాదు ప్రభుత్వం సిర్‌పూర్ పేపర్ మిల్లు యొక్క 88145 షేర్లను లక్ష రూపాయలకు అమ్మింది. అకౌంటెంట్ జనరల్ ఈ షేర్ల అమ్మే ముందు స్టాక్‌ఎక్స్‌ఛేంజి కొచేప్పట్ల తెలుసుకున్న ఎడలదు. 8.88 లక్షలకు విక్రయింపబడేవన్న అభిప్రాయాన్ని ఇచ్చారు. దీనిఅమ్మకం గూర్చి ప్రభుత్వానికి తప్పుడు సలహా ఇవ్వబడినందునదీనికి బాధ్యుడగు అధికారిపైదర్యాప్తుజరుగుతున్నది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృష్టికి ఈ అంశం 1957 లో తేబడినది.

పంజాబ్ సుహృద్భావ ప్రతినిధి వర్గం

నిన్ననే పాకిస్తాన్‌కు ఆగమనం

లాహోర్, జన 19

60 మందితో కూడిన భారతీయ ప్రతినిధి సంఘం పంజాబ్ గవర్నర్ శ్రీ ఎన్. వి. గాడ్గిల్ నాయకత్వాన నిన్న ఇచటికి వచ్చింది. భారత-పాకిస్తాన్ సరిహద్దు వివాద పరిష్కారానంతరంసుహృద్భావంతో ఈశాకసంభవించింది. వీరు సరిహద్దు ప్రాంతమునకు రాగానే పశ్చిమ పాకిస్తాన్ ప్రధాన కార్యదర్శి స్వాగతం చెప్పారు. ఆతర్వాత పశ్చిమ పాకిస్తాన్ సైనికులు శ్రీ గాడ్గిల్‌కు వందన సమర్పన చేశారు. పిదప శ్రీ గాడ్గిల్ రాజ్‌భవన్‌కు వెళ్ళారు.

'బ్రిటిషురాణివ్యక్తిత్వం'

న్యూఢిల్లీ, జన 19

"బ్రిటిషు రాణి వ్యక్తిత్వం" అన్న విషయాన్ని గురించి భారతదేశంలోని యునైటెడ్ కింగ్‌డం హైకమీషనరు సర్ పాల్ గోర్‌బూత్, యునైటెడ్ కింగ్‌డంలోని భారత హైకమీషనరు శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌చేసే ప్రసంగాలను ఆకాశవాణి ఢిల్లీ కేంద్రం యీ నెల 20వ తేదీన రాత్రి 9-30 గంటలకు ఢిల్లీ "బి" మీటర్లపై ప్రసారం చేస్తుంది ఆకాశవాణి కేంద్రాలన్నీ యీ కార్యక్రమాన్ని రిలేస్తారు.

ఈ నెల 22వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు బాలల కార్యక్రమంలో "రాయల్ కుటుంబం కథ" ప్రసారంచేయబడుతుంది.

ఆదిమ జాతుల సంక్షేమానికృషి

సాంఘిక కార్యకర్తలకు రాష్ట్రపతిప్రసాద్ ప్రధాని నెహ్రూల సలహా

న్యూఢిల్లీ, జన 19

ఆదిమజాతివర్గాల ఆర్థిక సాంఘిక పరిస్థితుల అభివృద్ధికి తీవ్రముగా కృషిచేయాల్సిన ఆవశ్యకతను రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్, ప్రధాని నెహ్రూ నొక్కివక్కాణించారు.

ఆదిమజాతుల అభ్యున్నతికై ప్రయత్నించే సాంఘిక కార్యకర్తలు వారివిశ్వాసాలు ఆచారాలకు భంగం కలుగకుండా వర్తించాలని ఈద్దరు నాయకులు సలహా ఇచ్చారు.

కీర్తిశేషులు ధక్కర్ బాపా స్మారకమందిరాన్ని రాష్ట్రపతి తెరవగా ఆతని చిత్రాన్ని ప్రధానిఆవిష్కరించారు. ఈసందర్భంలో కేంద్ర హోంమంత్రి పంత్, యు.ఎన్. ధేబర్ గారలు గూడా ప్రసంగించారు. ధక్కర్ బాపా ఆదిమజాతులకై చేసిన సేవను ప్రస్తుతించారు. రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ భారతీయ ఆదిమజాతి సేవక సంఘ అధ్యక్షులు ఈ సంఘం దీని అనుబంధసంస్థలు ఆదిమజాతుల సుఖమానికి గణనీయమైన కృషిచేస్తున్నవి. పాఠశాల, వైద్యశాలలు తెరవడం మంచినీటిబావుల త్రవ్వడంలాంటి ఉపయోగకరమైన పనుల నిర్వహిస్తున్నవి

ఆంధ్రప్రదేశ్ ముస్లింలీగ్

అసెంబ్లీ మరియు పార్లమెంట్ స్థానాలకు పోటీ

హైదరాబాద్, జన 19

వచ్చే జనరల్ ఎన్నికలలో పార్లమెంట్ మరియు అసెంబ్లీ స్థానాలకు ఆంధ్రప్రదేశ్‌ముస్లింలీగ్ పోటీచేస్తుంది. తెలంగాణా ముస్లిం లీగ్ కార్యకర్తల సమావేశంలో ఉస్మాన్ బిన్ సాల్హెల్ ఖైదీఈవిషయాన్ని వెల్లడిచేశారు.

మన ప్రణాళికలకు విదేశి ద్రవ్యం

మిక్కిలి అవసరమని శ్రీ మెహతా వెల్లడి

బొంబాయి, జనవరి 19

మనము చేయు అభివృద్ధి పనులకు కావలసిన విదేశి ద్రవ్యం అతి ముఖ్యమైనదని పారిశ్రామిక ఋణ, పెట్టుబడి సంస్థ అధ్యక్షులు శ్రీ జి. ఎల్. మెహతా నిన్న ఇచట అన్నారు.

ఇచట అంతర్ కళాశాల ఫోరమ్ అధ్వర్యాన యేర్పాటు చేయబడిన సమావేశంలో "విదేశి ద్రవ్య సమస్య"మ గూర్చి మాట్లాడుచు తృతీయ ప్రణాళికలో రు.1900 కోట్ల విదేశి ద్రవ్యము అవసరమున్నట్లు అంచనా వేయబడిందని, ఇది ఒక అంచన మాత్రమే కనుక ఇంతకన్నా అధిక విదేశి సహాయమవసరముండగలదని భావించాలని శ్రీ మెహతా చెప్పారు.

న్యూయార్కుపత్తి

న్యూయార్కు జనవ 19

ప్రారంభం	32-11
ముగింపు	32-11

దర్శించండి:

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము

హైదరాబాద్.

1961 ఫిబ్రవరి 10 వరకు

అద్భుతమైన గొప్ప నృత్య ప్రదర్శనలు

(క్రీడాకారుల సంక్షేమ ఫెడరేషన్ సహాయార్థం)

పద్మిని & రాగిణి

సినిమా రంగంలో ప్రఖ్యాతి గాంచిన తిరువాన్కూర్ సిస్టర్‌లు

జయమాల, ఇందుమాల, సరోజ, లీల, తంగం, రంగనాయకి, బేబి లక్ష్మిలతో సహా.

ఎగ్జిబిషన్ థియేటర్‌లో

21 మరియు 22 జనవరి 1961 సాయంత్రం 7 గంటలకు

నృత్య ప్రదర్శనలు ఇస్తారు.

ఈ అవకాశాన్ని జారవిడువక భరత నాట్యాన్ని తేలిక నృత్యాలను దర్శించండి.

ప్రవేశ రుసుము: రూ. 25/- 15/- 10/- 5/- 3/-

అడ్వాన్సు బుకింగ్:- ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లోని అజంతా గేటువద్ద మరియు నియోమైసూర్ షోప్ స్టేషన్ రోడ్ హైదరాబాద్, తాజ్‌మహల్ హోటల్ ఆబిడ్ రోడ్. స్విమ్మింగ్ అసోసియేషన్ ఫతేమైదాన్ హైదరాబాద్, సైంటిఫిక్ ఇంజనీరింగ్ వర్కస్, బషీర్ బాగ్.

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం

హైదరాబాద్

ద్రాక్షగుత్తుల వేలం

ఎగ్జిబిషన్ మైదానము ముకర్రంజాహిరోడ్డు హైదరాబాద్‌లోని ద్రాక్షతోటలోగల ద్రాక్ష గుత్తులు 27 జనవరి సాయంత్రం 6 గంటలకు ఎగ్జిబిషన్ ఆఫీసువద్ద వేలం చేయబడుతవి 28 జనవరి మధ్యాహ్నం 3 గంటల వరకు పాటపాడువారు రు. 500/- కొరకు డిపాజిట్ చేయాలి హక్కుజాబితర్వాత మిగతా మొత్తం వెంటనే చెల్లి వసలసియుండి మిగత వివరములు ఎగ్జిబిషన్ కార్యాలయమువద్ద పొందవచ్చును.

కమ్యూనిస్టు ఉపద్రవం నుండి రక్షణ

నాల్గు ఆసియాదేశాల విదేశాంగ మంత్రుల సమావేశం

మనిలా, జనవరి 19

నాల్గు కమ్యూనిస్టు వ్యతిరేక ఆసియా దేశాలు విదేశాంగ మంత్రులు తమ దేశాల భద్రతా సమస్యల చర్చించుకోడానికి ఇక్కడ రెండు రోజుల పాటు సమావేశమవుతున్నారు. ఈ దేశాలు దక్షిణ వియత్‌నామ్ దక్షిణ కొరియా ఫిలిప్పైన్స్ జాతీయ చైనా.

కమ్యూనిస్టు వ్యతిరేక రక్షణలో ఈ సంప్రదింపులు ఆసియా పసిఫిక్‌లలో క్రొత్త ధోరణిని సృష్టించగలవని ఆశింపబడుచున్నది.

గూడ్సుబండితో ట్రాలి ఢీకొనుట

డోర్నకల్ సమీపాన దుస్సంఘటన

మహబూబాబాద్, జన 19

ఇక్కడికి సుమారు 16 మైళ్ళపై దూరాన డోర్నకల్ పాపటపల్లి రైల్వే స్టేషన్‌ల మధ్య జనవరి 13 న ఉదయం ఒక ట్రాలిను గూడ్సుబండిని ఢీకొనటం వల్ల పట్టాల మీద నుంచి విసిరి వేయబడిన ట్రాలికి అందులో ఉంచబడిన ఒక సర్వే యంత్రానికి చాలావరకు నష్టం కలిగిందని తెలియుచున్నది. పట్టాలు మార్చివేసే పనిలో పాల్గొంటున్న ఒక సర్వేయర్ల బృందం ఆ ట్రాలిలో ప్రయాణిస్తుండగా ఈ సంఘటన జరిగిందని. కాని అదృష్ట వశాత్తు ఎట్టి తీవ్ర గాయాలు లేకుండా తప్పించుకోగలిగారని చెప్పబడుతున్నది.

ఈ ప్రమాద కారణాల దరియాప్తు కొనసాగుచున్నట్లు రూఢిగా తెలియుచున్నది.

నిరాహారదీక్ష

గూడూర్ సిరామిక్ మజ్దూర్ యూనియన్ అధ్యక్షుని తలంపు

గూడూరు, జన 19

గవర్నమెంటు సిరామిక్ మజ్దూర్ యూనియన్ (గూడూరు) కార్మికుల యొక్క చిరకాల వాంఛనీయమగు కనీస కోర్కెలను గూర్చి గత మూడు సంవత్సరములుగా ప్రభుత్వ దృష్టికి తెచ్చినప్పటికిన్ని, ప్రభుత్వము సానుభూతి చూపవందున సంఘ అధ్యక్షులు జనవరి 26 నుండి నిరాహారదీక్షా సత్యాగ్రహమును ప్రారంభించనున్నారని ఒక ప్రకటనలో పేర్కొనబడింది.

డెప్యూటీ కలెక్టర్, మిర్యాలగూడ (నల్గొండ)
శ్రీ మహమూదలీఖాన్ సాహెబ్
వ్రాయుచున్నారు.
కొన్ని దినముల నుండి కంటి జోడు వాడుచున్నాను. పూర్వము వాడిన జోడు మార్చవలసి వచ్చినది. వాటితో వ్రాయను, చదువను చాల శ్రమగా యుండెను. తుమారు డాక్టర్ లు ఖ్మాన్ గారితో నేత్రపరీక్ష జరపించుకొనుటకు ఊహించి 1960 జులై 4 వ తేదీ వారి నూతన షోరూం "జనతా ఆప్టిక్స్" నిజాం పాహిరోడ్డు, హైద్రాబాద్‌పోయి డాక్టర్ గారితో నా నేత్ర పరీక్ష చేయించితిని తన కార్ఖానా నుండియే ఒక కంటిజోడు చేయించి ఇచ్చిరి. అనేకవిధముల సుఖముగా ఉన్నది. నేను వారి షోరూంలో గడిపినంతవరకు వారు తమ వద్దకి వచ్చుకోరులతో ప్రవర్తించు వినయవిధేయతలను కనిపెట్టుచుంటిని. నిజానికి డాక్టర్ గారు చాల ఉదారతతో ఓపికతో వచ్చుకోరులకు సానుభూతిగా పరిశీలింతురు వీరు మూడు తరముల నుండి వంశపరంపరగా వచ్చు నేత్రచికిత్సానిపుణుల కుటుంబములోని వారు. ఈ అన్ని కారణాల వల్ల ముఖ్యముగా వీరి షోరూం ఏర్పాట్లనుగురించి చాలసంతసిస్తిని. వీరి వద్ద పనిచేయువారు కూడ చాల నమ్రతతో ప్రవర్తింతురు. డాక్టర్ లు ఖ్మాన్ గారు వాస్తవముగా ఒక అనుభవముగల నేత్రపరీక్షానిపుణులు. తనవృత్తిలో ఆరితేరిన దిట్ట. కావున అవసరము గలవారు డాక్టర్ గారి అనుభవం, లాభదాయకసలహాలనుండి ఎల్లరు లాభపడగలరని కోరుచు, డాక్టర్ గారి వ్యక్తిత్వమును గూర్చి వేరే చెప్పనవసరంలేదని తుదకు వారి ప్రతిపని విజయవంతమగు గాక యని ఆశిస్తున్నాను.
తేది. 4-7-60 సం॥
మీరును నేత్రపరీక్ష చేయించుకొని అనువైన కంటిజోడు వాడుకొనుటకు ప్రఖ్యాత డాక్టర్ గారి సేవను పొందగలరు.
నోట్:- మహిళలకు పర్దా ఏర్పాటు కలదు.

కాన్పూరి సం॥ మాఘ శు॥ ఏకాదశి
మ. 1-41 పూ.భా. రా. 4-12
మ. మ. 11-47 మొ: 1-17 వరకు
(శ్రీ విశ్వావసు నామము: 30-10-1960)
20-1-1961 శుక్రవారము

"ఏను కొంద అల్పబుద్ధులు నను నెంతయు ధిక్కరింప నవ్వఁగవారిం గొనక బుధులైన విప్రులు, నని మిషులును మెచ్చుచుండ ననియెద నీతోన్."

— భారతము (శాంతి)

గోలకొండ పత్రిక
ఫోన్ నెం. 35280
1961 జనవరి 20
శుక్రవారము

భారత దేశములో అణుయుగము

ఈనెల 17 వ తేదీ నాడు బొంబాయి నగర సమీపమందలి ట్రాంబే ప్రాంతములో భారత ప్రధానమంత్రి శ్రీ జవహర్లాల్ నెహ్రూ నూతన అణుశక్తి కేంద్రమును ప్రారంభించియున్నారు. ఈ కేంద్రస్థాపనతో భారత దేశము అణుయుగములోనికి అడుగు పెట్టినదని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ యీ సందర్భమున ఉద్ఘాటించియున్నారు. అణుశాస్త్రవిజ్ఞానముయీనాడు కొన్ని దేశాలకు మాత్రమే తెలిసియున్నది. ఈ రంగములో ప్రపంచానికి నాయకత్వము వహించుచున్న దేశాలు రష్యా, అమెరికాలు. వీని తరువాత పేర్కొనదగిన అణుశక్తిసంపన్నమైన దేశాలు కెనడా, ఇంగ్లండు, ఫ్రాంసులు. భారత దేశము గూడ కొంత కాలము నుండి అణుశాస్త్ర పరిశోధనా రంగములో కృషి జేయుచున్నది. మనదేశమందలి అణుశాస్త్ర విజ్ఞానవేత్త శ్రీ భాభా ప్రపంచ వైజ్ఞానిక రంగములో ఉన్నత శ్రేణిని అలంకరించుచున్నారు. ఇది మనకు గర్వకారణమైన విషయము. మన దేశములో గడచిన కొన్ని సంవత్సరాలయందు యీ రంగమున జరిగిన అభివృద్ధికి శ్రీ భాభా కృషియే ప్రధాన కారణమని చెప్పవచ్చును. ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ యీ కృషిని పోత్సహించుటలో ప్రత్యేక శ్రద్ధను తీసికొనినారను సత్యమును యీ సందర్భమున గుర్తించవలసి యున్నది.

ట్రాంబేలో యీ వారము కొత్త గాసాపించిన కేంద్రము మిక్కిలి శక్తిమంతమైనది. ఈ కేంద్రము వ్యవసాయ, పారిశ్రామిక, వైద్య రంగాలలో ప్రగతికి ఉపయుక్తమై, ఆర్థికాభివృద్ధిని సాధించగలదని విశ్వసించబడుచున్నది. ఈ కేంద్ర స్థాపనకు కెనడా సహాయము ప్రధాన కారణమైయున్నది. భారతదేశాభివృద్ధి ప్రణాళికలకు సహాయము గావించుచున్న దేశాలలో కెనడా దేశముకు ప్రత్యేకముగా పేర్కొనవలసియున్నది. మద్రాసు రాష్ట్రములో అన్నిటికన్న పెద్ద జల విద్యుత్ ప్రణాళికయైన కుందాప్రాజక్టు కెనడా సహాయ సహకారాల వలననే అమలు జరుగుచున్నది. ఇండియా-కెనడా దేశాల మధ్య అత్యంత స్నేహ సంబంధాలు నెలకొనియున్నవి. అంతర్జాతీయ రాజకీయ రంగములోను, కామన్వెల్తు కూటమిలోను యీ ఉభయ దేశాలు అత్యంత సుహృద్భావ యుతమైన సంబంధాలను కలిగి యున్నవి. ట్రాంబేలోని అణుశక్తి కేంద్రము యీ స్నేహ సంబంధాలకు ఉత్కృష్ట ఉదాహరణయై యున్నది. ఈ కేంద్ర స్థాపన సమావేశములో కెనడా ప్రతినిధిగా పాల్గొనిన మహాశయులు ఉభయ దేశాల స్నేహ సంబంధాలను గూర్చి ప్రస్తావించి యున్నారు. అణుశక్తికి కావలసిన ధోరియం, యురేనియం మొదలైన ముడి సరుకులు మన దేశములో పుష్కలముగా లభించుచున్నవి. అందుచేత అణుశక్తి ఉత్పత్తికి మనదేశములో మంచి అవకాశాలుగలవని చెప్పవచ్చును. ఈ అవకాశాలను సంపూర్ణముగా వినియోగించుకొనవలసి యుండును. అందుకొరకు ట్రాంబేలో స్థాపించిన భారీ అణుశక్తి కేంద్రము సర్వవిధాల ప్రయోజనకారి కాగలదని విశ్వసించవచ్చును.

అతి సూక్ష్మమైన అణువును విభజించుట వలన బ్రహ్మాండమును బ్రద్దలుచేయగల అమోఘమైన శక్తిని ఉత్పత్తిచేయవచ్చునని తెలుసుకొని, అణు విభజన రహస్యమును వెల్లడిచేసిన మహాశయుడు ఐన్‌స్టైయిన్. ఐన్‌స్టైయిన్ పరిశోధనతో ఆధునిక విజ్ఞాన రంగములో విప్లవాత్మకమైన నూతనయుగము ప్రారంభమైనది. మహామేధావియైన ఐన్‌స్టైయిన్ మహాశయుడు మన ఋషీశ్వరులవంటి పవిత్రమూర్తి. ఆధునిక విజ్ఞానమునకు బ్రహ్మవంటివాడు ఐన్‌స్టైయిన్. తాను వెల్లడి చేసిన రహస్యాలు, కనుగొనిన సత్యాలు జగత్కల్యాణమునకు ఉపయోగకరములుగా నుండవలెనని ఐన్‌స్టైయిన్ ఉద్ఘాటించి యుండెను. అణుశక్తి విధ్వంసక కార్యకలాపాలకు వినియోగపడుట ఐన్‌స్టైయిన్‌కు యిష్టముగా నుండలేదు. ఐన్‌స్టైయిన్ అభిప్రాయమునకు భారత ప్రధాని శ్రీ నెహ్రూ యీనాడు ప్రాతినిధ్యము వహించుచున్నారు. సమస్తవిజ్ఞానము (అణువిజ్ఞానముతో పాటు) మానవజాతి క్షేమానికి ఉపయోగపడవలెనని శ్రీ నెహ్రూ విశ్వాసము మరియు ప్రబోధము. ట్రాంబేలో స్థాపించిన యీ అణుశక్తి కేంద్రము అభివృద్ధి కార్యక్రమాలకు, దేశక్షేమానికి ప్రపంచ శాంతికి ఉపయోగపడవలసి యుండునని శ్రీ నెహ్రూ యీ కేంద్రమును స్థాపించుచు ఉద్ఘాటించి యున్నారు భారత దేశములో అణుశక్తి పుష్కలముగా ఉత్పత్తియై ప్రజల సర్వతోముఖాభివృద్ధికి, శాంతియుత ప్రణాళికలకు ఉపయుక్తము కాగలదని విశ్వసించుచున్నాము.

మంచిర్యాలలో పారిశ్రామిక విభాగ స్థాపన

ప్రభుత్వము సభ్యత్వ నిర్ధారణ చాలని యూత్ కాంగ్రెస్ నిర్ణయం

మంచిర్యాల, జనవరి 19

లక్సెట్టిపేట యూత్ కాంగ్రెస్ జనవరి 15 న మంచిర్యాలలో శ్రీ ఎస్. తంగపేలు అధ్యక్షతన సమావేశమై స్థానిక కాంగ్రెస్‌కు సంబంధించిన వివిధ విషయాలను చర్చించింది.

సంస్థ అభివృద్ధి నివేదికను యీ సమావేశంలో యూత్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఎ. రఘురాములు ప్రవేశపెట్టారు.

తృతీయ ప్రణాళికా కాలమందు మంచిర్యాలలో పారిశ్రామిక విభాగము నేర్పాటు చేయుటకై ప్రభుత్వము సభ్యత్వ నిర్ధారణ చాలని కార్యవర్గం ఒక తీర్మానము నామోదించింది.

గ్రామాలలో ప్రసవ సౌకర్యాలు కలిగించాలని, తాలూకా కేంద్రంలో వైద్యురాలిని నేర్పాటు చేయాలని, త్రాగునీటి సౌకర్యము కలిగించాలని మరికొన్ని తీర్మానములు ఈ సమావేశములో చేయబడినవి.

రాష్ట్రపతి ఆర్డినెన్సు క్రమబద్ధమైనదే

బొంబాయి న్యాయమూర్తుల నిర్ణయం

బొంబాయి, జన 19

కేంద్ర ప్రభుత్వోద్యోగులు గత సంవత్సరం మధ్యలో ప్రారంభించనుద్దేశించిన సమ్మెసందర్భంలో రాష్ట్రపతి దానిని నిరోధించడానికి జారీచేసిన ఆర్డినెన్సు (నిషేధపు) ఉత్తరువు క్రమబద్ధమైనదేనని బొంబాయి హైకోర్టు న్యాయమూర్తులు శ్రీ శాంతెగోఖలేలు నేడు తమ అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగులు ఊరేగింపులు లేవదీయడం, సమ్మె చేయుచేయడాని కుద్యుక్తులుకావడం, ఉద్యోగుల ప్రవర్తనకు, నిబంధనలకు భంగం కలిగినప్పేనని యీ నిబంధనలు రాజ్యాంగం పేర్కొన్న హక్కులను సంభవించినవి మొదటి నాలుగు ప్రేలుడులకు కారకులైన వారిని పట్టుకొనుటకు తగు సమాచార మందజేసిన వారికి రు. 2,500 ప్రకారం బహుమాన మివ్వబడునని ఢిల్లీ పోలీస్ మొన్న ప్రకటించింది. ఈ ప్రకటన మరురోజే ప్రేలుడు సంభవించుట గమనించాల్సిన విషయం.

ప్రణాళికా విజయానికి ప్రజలు సహకరించాలి

ప్రణాళికా సప్తాహ సందర్భగా శ్రీ మందుముల విజ్ఞప్తి

హైద్రాబాదు, జన 19

పంచవర్ష ప్రణాళిక విజయానికి ప్రజలు సంపూర్ణ సహకారములిచ్చుట చాలా ముఖ్యమని నిన్న ఇచట మల్లేపల్లి సాంఘిక సంక్షేమ కేంద్రములో పంచవర్ష ప్రణాళికా సప్తాహ సందర్భమున మాట్లాడుచు హోంమంత్రి శ్రీ మందుముల నరసింగరావు అన్నారు. ఈ సందర్భమున మంత్రి భారత సేవక్ సమాజ్ పాత్రను గూర్చి వివరించారు.

ప్రతి పౌరుడు దేశమునందు జరుగుచున్న వివిధ అభివృద్ధి పనులను తెలుసుకోవాలని, అట్టి పనులకు తనకు శక్తియైనంత వరకు సహకారమివ్వాలని మంత్రి శ్రీ మందుముల కోరారు.

పంచవర్ష ప్రణాళిక ప్రాంతీయ అధికారి శ్రీ సి. వి పేచ్. రావు మంత్రికి స్వాగతం చెప్పారు. ప్రణాళికను గూర్చి శ్రీయుతులు మహమ్మద్ సుల్తాన్, నారాయణస్వామి, తదితరులు ఉపన్యసించారు.

ఆర్. టి. సి. విస్తృతి పథకం

నగరంలో 30, జిల్లారూట్లలో 35 నూతన బస్సులు

హైద్రాబాదు, జన 19

గత సంవత్సరం డిసెంబర్ మాసాంతము వరకు ఆంధ్ర ప్రదేశ్ రోడ్డు రవాణా కార్పొరేషన్ హైద్రాబాదు నగరంలో 31 నూతన బస్సులను ప్రవేశ పెటింది. ఈ సంవత్సరం మరో 15 బస్సులను ప్రస్తుతముండే రూట్లలోను, ఇంకొక 15 బస్సులను నూతన రూట్లలోను ప్రవేశపెట్టుటకు కార్పొరేషన్ తలపెట్టింది.

నగరము నుండి జిల్లాలకు వెళ్ళు రూట్లలో గత సంవత్సరము 15 బస్సులు ప్రవేశ పెట్టబడినవి. ఈ సంవత్సరము అదనముగామరో 15 బస్సులు ప్రవేశ పెట్టబడగలవట. ఇంకొక 5 బస్సులను కూడ క్రొత్త రూట్లలో ప్రవేశపెడతారట.

ఈ విధంగా ప్రవేశపెట్టినచో అసిఫాబాద్‌కు ఒకటి, దేవరకొండకు 3, హన్మకొండకు 15, కరీంనగరమునకు 12, ఖమ్మంరకు 11, కొత్తగూడెమునకు 11, మహబూబ్‌నగర్‌నకు, 13, మెదక్‌నకు 7, నార్కెట్ పల్లికి 8, నిర్మల్‌కు 7, నిజామాబాద్‌కు 15, వనపర్తికి 9 బస్సుల సౌకర్యం నగరడిపో నుండి లభించగలదు.

పారిశ్రామిక వస్తు ప్రదర్శన

ఆవరణలో యేర్పాటు చేసిన 20 వ అఖిలభారత చిత్రకళాప్రదర్శనాన్ని యీనెల 21 సాయంత్రం మకర్రంజా రాకుమారుడు ప్రారంభిస్తారు. రాపమారి అసోసియేషన్ మకర్రంజాబహుమతులు పంచిపెడతారు.

లావోస్ సైన్యాలకు అమెరికా విమానాలు

వాషింగ్టన్, జన 19

రాయల్ లావోస్ ప్రభుత్వం కోరిక మీద అమెరికా లావోస్ ప్రభుత్వం సైన్యాలకు 8 విమానాలను అందజేసింది.

వీటిలో నాల్గు హెలికాప్టర్లు, మరి నాలుగు రెండు సీట్ల టి-6 చిన్న శ్రేయిసింగు విమానాలు ఉన్నాయని విదేశాంగ శాఖ సమాచారాధికారి లింకన్ వైట్ మంగళవారంనాడు చెప్పారు. టి-6 విమానాలలో తేలిక ఆయుధాలు మాత్రం ఉంటాయి. పరిశీలనకు, లైజాన్ కార్యాలకు ఇవి ఉపయోగపడతాయి.

లావోస్‌కు మామూలుగా జరిగే అమెరికా సైనిక సహాయ కార్యక్రమాలలో భాగంగా ఈ విమానాలను పంపినట్లు శ్రీ వైట్ చెప్పారు. లావోస్ లో ప్రభుత్వం అస్థిరత సంభవించి కమ్యూనిస్టు పక్షం అధికారం చేపట్టినచో ఆ దేశం కమ్యూనిస్టు ఆధీనమగుటకు అవకాశం ఉన్నది. దీనిని బట్టి ఆ వార్త అర్థమవుతుంది" అన్నారు.

లావోస్‌లోని కమ్యూనిస్టు అనుకూల దళాలకు పంపబడుతున్న సహాయాన్ని ఆటంకించటం జరిగిందట కదా అని అడుగగా "ఆ కథలునిజం కాకపోవటం విచారకరం" అన్నారు.

అమెరికా ఎగుమతుల పెరుగుదల

వాషింగ్టన్, జన 19

1959లో నూరుకోట్ల డాలర్లకు పడిపోయిన అమెరికా ఎగుమతి సరుకులు విలువ 1960లో 5వందల కోట్ల డాలర్లు పెరగవచ్చుననుకుంటున్నారు దిగుమతులు 1959 ప్రమాణంలోనే ఉండగా ఎగుమతులు మాత్రం పెరగటం దీనికికారణం.

అమెరికా అంతర్జాతీయ వాణిజ్య అసిస్టెంటు సెక్రెటరీ బ్రాడ్లీ ఫిన్క్, 1960 సంవత్సరాంతంలో అమెరికా విదేశీ వాణిజ్య సమీక్షలో ఈ సంగతి వెల్లడించారు.

1960లో తొలి 11 నెలల లెక్కలనుబట్టి, 1959సంవత్సరపు సైనికేతర వస్తువుల ఎగుమతులు 1690 కోట్ల డాలర్ల ఉంటే యీ సంవత్సరం ఎగుమతులు 1950 కోట్ల డాలర్లను మించవచ్చునని తెలుపుతున్నది.

ఎగుమతులు పెరుగుదలతో పోల్చి చూస్తే దిగుమతులు "మందకొడి"గా ఉన్నవి. 1959లో దిగుమతులు 1520 కోట్ల డాలర్లకు ఉండగా 1960లో ఇవి 15 వందలకోట్ల డాలర్లకు పడిపోయినవి.

పశ్చిమ ఐరోపా, జపాన్‌లలో వస్తువుల ధరలు పెరిగిన కారణంగా 1960 లో విదేశాలలో అమెరికా సరుకుల అమ్మకం బాగా పెరిగిందని శ్రీ ఫిన్క్ చెప్పారు. మరొక కారణం అనేక దేశాలలో డాలరు క్రయవస్తువులపై దిగుమతి నిర్బంధాల సడలింపు అన్నారాయన.

1960లో బాగా విస్తృతమయిన విదేశీ మార్కెట్లలో అమెరికా సరుకుల ప్రమాణం 20 శాతందాకా పెరిగి ఉండవచ్చునని శ్రీ ఫిన్క్ తెలిపారు. 1959లో విదేశీ మార్కెట్లలో అమెరికా సరుకుల ప్రమాణం 19 శాతం మాత్రమే వున్నది. అయితే 1950తో ప్రారంభమయిన దశాబ్దపు తొలిభాగంలో విదేశీ మార్కెట్లలో అమెరికా వస్తువుల పరిమాణం 1960 కంటే కూడా జూన్- 21 మొదలు 22శాతం దాకా ఉండేది.

అసభ్యసినిమాలు

కేంద్రంచే నిషేధింపబడాలని శ్రీ టాండన్ అభ్యర్థన

అలహాబాదు, జన 19

ప్రజలలో అసభ్యకర ప్రవర్తనను వ్యాపింపచేయు చలనచిత్రాలను కేంద్రప్రభుత్వం నిషేధించాలని మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పురుషోత్తం దాస్ టాండన్ నిన్న అలహాబాద్ సర్వోదయ మండలికి అంపిన సందేశంలో అభ్యర్థించారు.

"మనదేశంలో ప్రస్తుతం నిర్మించబడుచున్న చలనచిత్రాలు సంఘంలో అసభ్యకరప్రవర్తనకు మూలమవుచున్నవి. చిత్ర నిర్మాణములోమార్పు చాల అవసరమని నేను భావిస్తున్నా" అని శ్రీ టాండన్ పేర్కొన్నారు. అసభ్యకర సినిమా పోస్టర్ల విషయమై ఆచార్య భావే ఉద్యమమును పేర్కొంటూ యీ విషయమై సినిమా వారికి యెట్టి అభ్యంతర ముండకూడదన్నారు.

వచ్చే పదేళ్ళు ఇండియా భవిష్యత్తును తేల్చగలవు

బి. కె. నెహ్రూ అభిభాషణ

టస్కన్ (అరిజోనా), జన 19

ఇప్పటినుంచి వచ్చే పదేండ్ల కాలం భారతదేశ చరిత్రలో అతిముఖ్యమైనదనీ, భారతభవిష్యత్తును ఇది తేల్చగలదని అమెరికాలో ఇండియా ఆర్థిక వ్యవహారాల కమిషన్ జనరల్ శ్రీ బి. కె. నెహ్రూ అన్నారు.

శ్రీ బి. కె. నెహ్రూ ప్రస్తుతం అమెరికాలో పశ్చిమ రాష్ట్రాలలో ఉపన్యాసాలిస్తూ పర్యటిస్తున్నారు. ఆయన జనవరి 7న ఇక్కడి వాణిజ్య మండలి వార్షిక సమావేశంలో ప్రసంగించారు. అనంతరం శాన్‌ఫ్రాన్సిస్కో కామన్వెల్తు క్లిబ్బులో ఉపన్యసించవలసి ఉన్నది.

ఆయనచేసిన ఈ ఉపన్యాసాన్ని 8 వందల మంది సభికులు విన్నారు. భారతదేశం ఏటా 5 శాతం చొప్పున ఆర్థికాభివృద్ధిని సాధించ గోరుతున్నదనిశ్రీ నెహ్రూ చెప్పారు. ఈలక్ష్యాన్ని సాధించటానికి 5 వేలకోట్ల డాలర్లకు సమానమయిన పెట్టుబడులు కావాలనీ, ఇందులో 4 వేలకోట్ల డాలర్లకు సమమైన మొత్తం దేశంలో లభిస్తుందనీ చెప్పారు.

ఈ ప్రయత్నం నెరవేరిన వాడు 'భారతదేశం శిఖరంమీద" ఉంటుందనీ, దాని ప్రజాస్వామ్యాన్ని అది రక్షించుకో గల్గుతుందనీ అన్నారు. రెండు దశాబ్దంలో తన సొంత పెట్టుబడులతో ఆధారాలతో అభివృద్ధిని సాధించగల స్థితికివచ్చిన దేశాలలో ఇండియా మొదటిది కాగలదు కూడానని ఆయనన్నారు.

అయితే విజయం సాధించటానికి చాల కష్టపడి పనిచేయాలి. ఇండియాలో ఈ కృషికి అపజయం కలిగితే దాని ఫలితాలు ఇండియాలోనే గాక దాని వెలుపల కూడా ఉండగలవుఅని శ్రీ నెహ్రూ అన్నారు.

"మేము విఫలమయితే మిగతా 2 వందలకోట్లమంది వెనుకచిక్కి ఉన్న ప్రజల సంగతి ఏమవుతుంది? వారు ఇండియా అనుసరిస్తున్న స్వేచ్ఛా సమాజపద్ధతిని అనుసరిస్తారా లేక కమ్యూనిజంవైపు తిరుగుతారా? అని ఆయన ప్రశ్నించారు.

"ప్రపంచ జనాభాలో ప్రతి ఏడుగురికి ఒకరిచొప్పున భారతీయులున్నారు. భారత ప్రజలకు ఏమి జరిగితే మిగతా ప్రపంచానికి అది జరుగుతుంది" అన్నారు.

విదేశీ ఋణాలు సంపాదించటం ఇప్పుడు తనపనిఅనీ ఈ ఋణాలు ప్రయివేటు సంస్థలనుంచీ, ప్రభుత్వం నుంచి కావాలనీ, అట్లాలభించినప్పుడు పంచవర్ష ప్రణాళిక విజయానికి అవసరమయిన మరింతశక్తినీ, ఎరువులను ఇంకా అనేక ఇతర అవసరసరుకులను ఇండియా ఉత్పత్తి చేయగలుగుతుందనీ శ్రీ నెహ్రూ చెప్పారు.

ఇండియా ఆర్థికాభివృద్ధి ఉద్యమంలో అశాజనకమయిన అంశాలు చాల ఉన్నాయన్నారు.

"భారతదేశం అతి ప్రాచీన నాగరికత గల దేశమని గుర్తుపెట్టుకోవాలి. కనుకనే మేము అంత తేలికగా గాభరపడిపోము. ఇదివరకూ, ఎన్నోసార్లు కష్టాలను చవిచూచాము. అయినా మాలో ఓర్పుఉన్నది" అన్నారు శ్రీ బి. కె. నెహ్రూ.

రాష్ట్రంలో తెనెటీగల పరిశ్రమ అభ్యున్నతి

శ్రీ కాకుళం, తూర్పు గోదావరులలో పరిశ్రమ కేంద్రాల స్థాపన

హైద్రాబాదు, జన 19

శ్రీకాకుళం, తూర్పుగోదావరిజిల్లాలలో విశేషంగా అవకాశాలు, అనుకూలమయిన వాతావరణం వుండటం వల్ల, రాష్ట్రంలో తేనెటీగల పరిశ్రమ కేంద్రాలను నెలకొల్పడానికియీ రెండు జిల్లాలను ఎన్నుకోవటం జరిగింది.

శ్రీకాకుళం జిల్లా నిర్మాణకార్యక్రమ సంఘం, తూర్పు గోదావరి జిల్లాలోని శీతానగరం కె. సి. ఎన్. ఎం. ట్రస్టు పరిశ్రమ నిర్వహణబాధ్యతను వహిస్తాయి. తూర్పుగోదావరి జిల్లాలో నెలకొల్పే కేంద్రానికి పరిశ్రమ నభివృద్ధి చేసేందుకు అవసరమైన ధనసహాయం చేయటం జరిగింది.

మొత్తం రూ. 29,142-90 న. పైసలు గ్రాంటు రూపముగా 1959-60 లో అందచేయబడింది.

చిత్తూరు గుంటూరు జిల్లాలలో తేనెటీగల పరిశ్రమ కేంద్రములు యేర్పాటు చేయడానికి, పరిశ్రమఅభివృద్ధికి తగిన అవకాశాలు వున్నందున యీ పరిశ్రమను అభివృద్ధి చేయడానికి వీలుగా ప్రతి జిల్లాలోను, ఖాదీ గ్రామపరిశ్రమల కమీషన్‌కు చెందిన, ధార్వార్‌లోని తేనెటీగల పరిశ్రమ శాఖ డైరెక్టర్ కార్యాలయశాఖను నెలకొల్పబడుతుందని రాష్ట్ర ఖాదీ గ్రామ పరిశ్రమల అధికార ప్రతినిధి వెల్లడించారు.

ఇంకా ఆయన యిలా చెప్పారు: ఈ సందర్భములో పని పారంభించడానికి ఒక సహకారసంస్థ గుంటూరు జిల్లాలో యేర్పాటు చేయబడింది. చిత్తూరు జిల్లాలో ఒక విస్తృత సహకార సంస్థ యీకార్యక్రమముకొరకు నెలకొల్పబడుచున్నది.

ఇండియన్ ఏర్‌లైన్స్ కార్పొరేషన్

ఈ సంవత్సరం కొద్ది లాభం పొందినట్లు మార్షల్ లాల్ వెల్లడి

మదురై, జన 19

కార్పొరేషన్‌కు చెందినట్టి పనికిరాని డకోటావిమానాలను మార్చి నూతన డకోటాలను కొనుటకు వచ్చే ఆర్థిక సంవత్సరములో రు. 14 కోట్లు భారత ప్రభుత్వం ప్రత్యేకించినట్లు ఇండియన్ ఏర్‌లైన్స్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్, ఏర్‌లైన్-మార్షల్ పి. సి. లాల్ నిన్న ఇచట చెప్పారు.

గత సంవత్సరము 55 డకోటాల వల్ల కార్పొరేషన్‌కు రు. 6 లక్షలు నష్టం కలిగిందని, కార్పొరేషనుకు చెందిన విస్కౌంట్ల వల్ల రు. 75 లక్షలు లాభంవచ్చిందని, కార్పొరేషన్ చరిత్రలో ఉత్ప్రథమంగా యీ సంవత్సరమే కొద్ది లాభం కలిగిందని మధుర, రామనాడ్ ఛేంబర్ ఆఫ్ కామర్స్‌న మర్పించిన విజ్ఞప్తి పత్రమునకు జవాబిస్తు మార్షల్ లాల్ తెలిపారు.

అమెరికా-ఇండియా ఆహార ఒడంబడిక

న్యూయార్క్, జన 19

అమెరికా - భారత దేశాల మధ్య గత మే నెలలో జరిగిన ఆహార ఒడంబడిక పరంగా అమెరికా వచ్చే నాలుగు సంవత్సరాలలో 170 లక్షల టన్నులు గోధుమ, బియ్యము రూపాయలకు భారత దేశానికి విక్రయిస్తుంది. ఈ విక్రయం ద్వారా వచ్చే సొమ్మును తిరిగి ఇండియాలోనే ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలకు వినియోగిస్తారు. అమెరికా-ఇండియా సహకార ప్రాతిపదిక మీద జరిగిన ఒప్పందాలలో కెల్లా ఇది పెద్దది. ఒక దేశం తగినంత ఆహారాన్ని నిల్వ చేసుకోడానికి తోడ్పడాలనే అమెరికా సంకల్పాన్ని ఆచరణలో పెట్టటంలో ఇది తొలి కార్యక్రమం. ఈ ఒడంబడిక పై సంతకాలు చేసే సందర్భంలో భారత ప్రభుత్వ ఆహార వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ "ఈ నాటి చరిత్ర వ్రాయవలసి వచ్చినప్పుడు, ప్రపంచంలో వెనుకబడిన దేశాలకు సహాయం నెరపటంలో అమెరికా చూపుతున్న మార్గదర్శకత్వాన్ని గురించి సువర్ణాక్షరాలలో లిఖించవలసి ఉంటుంది" అన్నారు.

ప్రధానితో ఫతేసింగ్ జరిపే భవిష్యత్ భేటీ

తారాసింగ్ వైఖరి

న్యూఢిల్లీ, జన 19

శిరోమణి అకాలీదళ ఉపాధ్యక్షులు శ్రీ శాంతి ఫతేసింగ్ ప్రధాని నెహ్రూల మధ్య జరిగే సంప్రదింపుల తొలి దశలో తాను పాల్గొనేదీ లేనిదీ గట్టిగా చెప్పలేనని సంస్థ అధ్యక్షులు మాస్టర్ తారాసింగ్ నిన్న యిక్కడ అన్నారు. ఉభయుల మధ్య యీ సంభాషణలు యెప్పుడు ప్రారంభమయ్యేదీ తనకు తెలియదని ఆయన చెప్పారు. సంభాషణల సమయంలో ఫతేసింగ్‌కు సహాయపడేందుకు యేమైనా ఒక సంఘం నియమించబడుతుందా అన్నదానికి అకాలీదళ కార్యవర్గం యీ విషయంలో యెటువంటి నిర్ణయం చేసినట్లులేదు; అటువంటి సంఘం మంటూ యేర్పడితే దానిలో తాను సభ్యుడుగా వుండేదీ లేనిదీ నమ్మకంగా చెప్పలేనని మాస్టర్ తారాసింగ్ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

త్వరలో ఆంధ్రా పేపరుమిల్లులో కాగితం ఉత్పత్తి పెరిగే సూచన

హైద్రాబాదు, జన 19

ఆంధ్రా పేపరు మిల్లులలోని కొత్త యంత్రం 1962 మధ్యలో ఉత్పత్తిని ప్రారంభిస్తుందని తెలుస్తున్నది. ప్రస్తుతం యీ మిల్సులో రోజూ ఉత్పత్తి అవుతున్న 11 టన్నులు యికమీదట 75 టన్నులకు పెరుగునని వని ప్రారంభించే కొత్త యంత్రం ఖరీదు 29ా లక్షల రూపాయలని అంచనా వేయబడింది.

శివరాత్రికి శ్రీశైలం వెళ్ళే యాత్రికులకు సూచన

కర్నూలు, జన 19

మహాశివరాత్రి పండుగ సందర్భములో శ్రీశైలం మహాక్షేత్రంలో ఉత్సవాలు ఫిబ్రవరి 9 నుంచి 15వరకు జరుగుతాయి. ఉత్సవాలకు శ్రీశైలం వెళ్లతలచుకొన్న యాత్రికులు కలరా వ్యాధి సోకకుండా టీకాలు ముందు వేయించుకొని వారు బయలుదేరు సప్పుడు టీకాలు వేయించుకొన్నట్లు తెలుపు సర్టిఫికెట్లు వెంట వుంచుకొని ఆరోగ్య అధికారులు అడిగినపుడు చూపవలెను అని తెలుపబడుచున్నది.

యునైటెడ్ కింగ్డమ్‌లో బౌద్ధ పాఠశాలలు

లండన్, జనవరి 19

వచ్చే వేసవిలో యునైటెడ్ కింగ్‌డమ్‌లో రెండు బౌద్ధ పాఠశాలలు ఏర్పాటవుతవి. బౌద్ధమత అనుయాయుల కోసము ఒకటి బ్రిటన్‌లో అమతమంచే

ఆకాశవాణి

హైద్రాబాదు- ఎ

శనివారం జనవరి 21

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత్. 6-45 భక్తి రంజని: 7-00 తె-వా, 7-15 విజయవాడ వలె, 7-45 సంగీతశిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 లలిత్ సంగీత్ 8-45 ప్రసార సమాప్తి.

మ: 10-45 క్రికెట్ కామెంటరి, 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వనితావాణి, (విజయవాడ నుండి రిలే), 1-30 లలిత్ సంగీత్: ఎమ్. పెరిందేవి, 1-50 తె-వా, 2-00 శాస్త్రీయ సంగీత్, 2-10 ఉ-వా, 2-20 శాస్త్రీయ సంగీతం, 2-30 క్రికెట్ కామెంటరి, 3-20 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

8-45 బాలానందం, 4-15 క్రికెట్ కామెంటరి, 5-00 ప్రసార సమాప్తి.

దివాన్ దేవిడి పద్ద
22-1-61 ఆదివారం ఉ.10-0 గం॥
వేలం
పరస్వతి బ్యాంక్ లిమిటెడ్ వారి ఉత్తరువు ప్రకారము అకుపచ్చరాళ్ళతో పొదిగిన బగ్‌లస్, పెద్ద మొత్తములో గల రంగూన్ టేకేవుడ్ దూలములు, వానములు, కిటికీలు, తలుపులు, జింక్ షీట్లు, ఇనుపకమ్ములు గర్డర్లు, మరియు నిర్మాణపు వస్తువులు, ఫర్నిచర్, క్రాకరి, డ్యూరీలు, పైకిళ్ళు, గృహాలంకరణ వస్తువులు వేలమునకు గలవు.
21-1-1961 తనిఖి
జె. మూసా అండ్ సన్స్
ఆక్షనీర్స్.

14 వ సంయుక్త వారము
విఠల్ ప్రొడక్షన్సువారి:
కనకదుర్గ పూజా మహిమ
అమర్ సెలెక్టు
చిల్కలగూడ. లాలాగూడ.
2 వ వారము!
ప్రభాత్ కృష్ణాటాకీస్
విజయవాడ. సూర్యాపేట.
పూర్ణా రిలీజ్.
(Nima)

2 వ వారము!
కీలుగుఱ్ఱం
★
జగత్ టాకీస్
సైదాబాదు.
ఆటలు: 2-45, 6-00, 9-30.
(Nima)

2 వ వారము!
శ్రీ ప్రొడక్షన్స్:
శాంతి నివాసం
తా॥ నాగేశ్వరరావు, రాజసులోచన, లేలంగి.
నూర్‌మహల్
అంబర్‌పేట
ఆటలు: 3-15, 6-30, 9-30
(Nima)

ఇండియా ప్రాజెక్టులకు అంతర్జాతీయ బ్యాంక్ సహాయం

క్రొత్తఢిల్లీ, జనవరి 19

భారత దేశము నందలి రెండు లేక మూడు ప్రాజెక్టులకు యీమధ్యస్థాపించిన అంతర్జాతీయ అభివృద్ధి సంఘము నుండి వచ్చే మాసం సహాయం లభించగలదని ప్రపంచబ్యాంక్ మిషన్ నాయకుడు జోసెఫ్ రుసిన్‌స్కీ నిన్న ఇచట విలేఖరులకు తెలిపారు. ప్రభుత్వము చేపట్టిన ప్రాజెక్టులకే యీ సహాయము లభిస్తుందని ఆయన చెప్పారు.

నాటుసారా తీసుక వెళ్లు కారు వేట

ఎక్సైజు సబ్ ఇనస్పెక్టర్‌కు గాయాలు

హైద్రాబాదు, జన 19.

గత సోమవారము నాటుసారాను తీసుక వెళ్ళుచున్న మోటారుకారును వెంటాడుచు హైద్రాబాద్ జిల్లా (తూర్పు) ఎక్సైజు సబ్ ఇనస్పెక్టర్ శ్రీ భగీరథ్‌సింగ్ గాయపడినాడు.

కారులో నాటుసారా తీసుక వెళ్ళు విషయం ముందే తెలిసి కవాడిగూడాలో దానికై పొంచియుండి అదిరాగానే మోటారు సైకిల్‌పై వెంటాడగా కార్ డ్రైవర్ మోటారు సైకిల్‌కు డ్యాష్ ఇచ్చి పారిపోయాడని తెలియుచున్నది. కారుడ్రైవర్ కారులోనుండి 12 సారాసీసాలను పారవేసి వెళ్ళాడని, ఆ విషయమై పరిశోధన కొనసాగుచున్నదని కూడ తెలిసింది.

సబ్ ఇనస్పెక్టర్ వైద్యశాలలో చికిత్స పొందుచున్నాడు.

సా॥ 6-00స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 "నగరవాణి" 7-00 తె-వా, 7-15 బేగమ్ అఖ్తర్, తలత్ మహమూద్, 7-30 విజయవాడ వలె, 7-40 ప్రసంగము (హిందీ), 7-50 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8 00 భారతీయ కవిత్వరీతులు, 8-15 జె. ఎమ్ డొమింగో: వయొలిన్, 8-30 రేడియో వార్తా చిత్రం (ఢిల్లీనుండి రిలే), 8-40 విరామ సంగీతం, 8-45 నేటి ప్రసంగం 8-55 విరామ సంగీతం, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము, (ఢిల్లీనుండిరిలే) 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హయిద్రాబాదు -బి
49.02 మీ (6120 కిలోసై)

ఉ. 6-30 హైదరాబాద్ ఎ వలె. 8-45 ప్రసార సమాప్తి.

30.86మీ(9720 కిలోసై)

మ॥ 10-45 హైదరాబాద్ ఎ వలె. 2-10 వయొలిన్: 2-20 హైద్రాబాద్ ఎ వలె, 3-20 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

9-45 హైద్రాబాద్ ఎ వలె, 5-00 ప్రసార సమాప్తి.

30.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె. 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 7-40 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్ 7-50 హైద్రాబాద్ ఎ వలె 9-15 ఇదీశంతు 9-30 హైద్రాబాద్ ఎ వలె, 11-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

85 7.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 భక్తి రంజని, 7-00 తె-వా, 7-15 వయొలిన్, 7-45 సంగీతశిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం వా 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైద్రాబాద్ నుండి రిలే), 1.00 "వనితావాణి" 1-30 లలిత సంగీతం 1-50 తె-వా 2-20 బొమ్మరిల్లు, 3-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 జీవితంలో రసవత్తరాలు: ప్రసంగము 7-40 ఫిల్మ్ సంగీతం 8-00 వయొలిన్ 8-30 రేడియో వార్తా చిత్రం: (ఢిల్లీ నుండి రిలే), 8 40 లలిత సంగీతము 9-00 ఆం-వా, 9-15 నాటిక హైద్రాబాద్ నుండి రిలే), 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము 11-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

9 వ సంయుక్త వారము!
ప్రగతి ఆర్ట్ ప్రొడక్షన్స్:
మా బాబు తెలుగు
తా॥ నాగేశ్వరరావు, సావిత్రి, లేలంగి, గుమ్మడి, రమణారెడ్డి.
రీగల్- ఖైరతాబాద్. రామా- వరంగల్.
ఆటలు: 6-00 మరియు 9-30 గం॥
(Nima) —శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్.

పశువుల అభివృద్ధి కేంద్రము

జోగిపేట సమీపాన స్థాపించుటకు రు. 5 లక్షల పథకం

జోగిపేట, జన 19

జోగిపేట సమీపంలోని చింతకుంట గ్రామంలో పశువుల అభివృద్ధి కేంద్రం నెలకొల్పుటకు జనవరి 6 న పశుశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ కృష్ణారావు జిల్లా పశుశాఖాధికారి శ్రీ బి. ఎస్. పురుషోత్తమరావు స్థల పర్యవేక్షణకై ఉన్ని సంఘ మేనేజరు శ్రీ కడల బాలప్పగారితో వెళ్ళి సుమారు 160 ఎకరాల విడిది భూమిని పరిశీలించారు. శ్రీ పురుషోత్తమరావుగారి ప్రోత్సాహంవలన స్థానికంగా గొర్రెల అభివృద్ధి సంఘ మేర్పడి శ్రీ బస్వపురం మల్లయ్యగారు అధ్యక్షులుగా, శ్రీ సీరూరు మాణిక్యం ఉపాధ్యక్షులుగా, శ్రీ కడల బాలప్ప కార్యదర్శిగా, శ్రీ బి. లక్ష్మణ ప్రసాద్ స. కార్యదర్శిగా, శ్రీ జి. విఠల్ కోశాధిపతిగా, మరికొందరు సభ్యులు ఎన్నికైనారు. మేలురకం గొర్రెల అభివృద్ధికై గొర్రెల అభివృద్ధి కేంద్రమువారు చాల ప్రయత్నించుచు విత్తనపు పొటేండ్లు - గొర్రెలు సరఫరా (తిరుగు యిచ్చే విధానంగా కొన్ని గ్రాంటు రూపంతో కొన్ని) చేయుచున్నారు. వీటిచే ఉత్పత్తి అయిన మేలురకం గొర్రె పిల్లలను గొర్రెల కాపరులతో ప్రభుత్వం వారుకొనిఇతర స్థానములకు సరఫరాచేయుచున్నారు. వీటిచే తెల్లని మెత్తని నివిడిగల ఉన్ని సిద్ధమవుచున్నది. ముందు ముందు ఇంకా అభివృద్ధి కాగల సూచనలున్నవి. ఇందుకు శ్రీ పురుషోత్తమరావు గారు చాల పాటుపడుచున్నారు. దీని ఫలితమే చింతకుంటలో 5 లక్షలతో లైఫ్ స్టాక్ ఫారం స్థాపించబడుచున్నది.

హిందీనిజాతీయభాషగా స్వీకరించాలి

ప్రాంతీయ భాషాభిమానం దీనికి అడ్డుకారాదని శ్రీరామయ్య విజ్ఞప్తి

కర్నూలు, జన 19

"జాతీయభాష హిందీని జాతీయ భాషాలతో, బాధ్యతలతో స్వీకరించాలికాని ప్రాంతీయ భాషాభిమానాలతో భగ్నంచేయ తగదని" జనవరి 15న కర్నూలు హిందీ ప్రేమి మండలి నూతన అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ పాలాదిరామయ్య (పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు) పైవిధంగా తెలిపారు.

"కర్నూలు పట్టణంలో ఒక లక్ష జనాభా ఉన్నప్పటికి హిందీ ప్రేమి మండలి సభ్యులు 100 మందిమాత్రమే వుండుట శోచనీయము దాదాపు వెయ్యిమందినైనా చేర్పించ యత్నించాలి" అని శ్రీరామయ్య అన్నారు

కాంగ్రెసు అధ్యక్షుడు పదవులలో 10 సంవత్సరాలకంటె ఎక్కువ వుండరాదన్న విషయము ప్రస్తావించి ఈ పదవీ కాలపరిమితి ముప్సిపల్ చైర్మెనులకుకూడా అనుమతించాలన్నారు. మద్రాసు, హైద్రాబాదు దక్షిణ హిందీ ప్రచార సభ కార్యదర్శులు శ్రీయుతులు ఉన్నవ రాజగోపాల కృష్ణయ్య, బాలచంద్ర ఆస్థలకు సన్మానం చేయాలని, వచ్చే నెలారంభంలో వార్షికోత్సవమును జరుపవలని అందుకై ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్యను ఆహ్వానించాలని శ్రీయుతులు పి.వి. నరసింహయ్య, ఆర్. వి. శేషాద్రి, కె. శివభూషణం, కుమారి పి. సులోచన, జి. సరస్వతి, యల్. సరస్వతి, జి. నరసింహులు, యస్. సూర్యనారాయణ, యస్. సుబ్బయ్య అను వారలను దక్షిణభారత హిందీ ప్రచార సభకు ప్రతినిధులుగా పంపాలని ఈ సమావేశంలో తీర్మానించనైనది.

ప్రారంభంలో కార్యదర్శి శ్రీ కె. శివశర్మ వార్షిక నివేదికను ప్రవేశపెట్టారు.

ఇదే సమావేశంలో అధ్యక్షులుగ శ్రీ పాలాది రామయ్య, ఉపాధ్యక్షులుగ శ్రీ యస్. యస్. గుప్త, శ్రీ యస్.సి. లక్ష్మయ్య, కార్యదర్శిగ శ్రీ కె. వి. శివశర్మ, సహాయ కార్యదర్శులుగ శ్రీ యం. శేషగిరిరావు, శ్రీ జి. రామచంద్రయ్య, సభ్యులుగ శ్రీయుతులు ఇ. అయ్యపురెడ్డి, ఆర్. వి. శేషాద్రి, జి. నరసింహులు, యల్ సరస్వతి, యస్. సూర్యనారాయణ, కె. నారాయణ, జి. సరస్వతి, టి. పట్టాభిరామయ్య, కె. శివభూషణం, ఐ.ఎ. పద్మనాభరావు. పి. వి. ధర్మారెడ్డి కార్యవర్గమునకు ఎన్నుకోబడినారు.

ఆస్పామి పుస్తకం జప్తు

హైద్రాబాదు, జనవరి 19

శ్రీహితేష్ జేసేరిపబ్లిషర్స్ "మితికాల్" అనే అస్పామి పుస్తక ప్రతులన్నింటిని జప్తు చేసుకుంటూ ఆస్పాం ప్రభుత్వం చేసిన ప్రకటన ఆంధ్రప్రదేశ్ గెజెట్‌లో ప్రచురితమవ బడుచున్నది. ఈ పుస్తకం ప్రచురకర్త శ్రీ యూపిసి చంద్ర దేవ. రామ్‌మూర్తి గారి ప్రెసులో ఇది ముద్రింపబడింది.

చేనేత వస్త్ర నిల్వలు

ప్రభుత్వం వెంటనే కొనాలి అని శ్రీ జి. కోటయ్య విజ్ఞప్తి

ఏలూరు, జన 19

"ఆంధ్రప్రదేశ్‌లో ఎనిమిది లక్షల రూపాయల విలువగల మద్రాసు క్లిత్రింగు అను చేనేత వస్త్రం నిల్వవున్నదని, వెంటనే దాని విడుదలకు మార్గము ఆలోచించనిచో గాష్ట్రములో విపరీత పరిస్థితులు ఏర్పడగలవని రాష్ట్ర లఘు పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీకి, కేంద్ర పరిశ్రమల శాఖా మంత్రికి చేనేత కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ జి. కోటయ్య టెలిగ్రాం ద్వారా ఆవేదన వ్యక్తపరిచారు.

ఇది చాలా ఆందోళనాకరమైన విషయం ఈ పరిస్థితిలో తాత్కాలిక సహాయం వెంటనే జరుగవలసిన అవసరంవుంది. నిల్వవున్న యీ వస్త్రము లను ఉండియా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎగుమతిసంస్థ వెంటనే న్యాయమైనధరకు కొని విడుదలకు ఏర్పాట్లు చేసుకోవాలి. ప్రస్తుతం ఏర్పడిన క్లిష్టపరిస్థితికి పరిష్కార మార్గం యిది ఒక్కటేతప్ప వేరే ఏమీ కనుపించుట లేదు. దీర్ఘకాలిక ప్రణాళికల విషయం తర్వాత క్షిమితంగా ఆలోచించవచ్చును. వెంటనే యీ తాత్కాలిక సహాయం చేయవలసిన కనీస బాధ్యత ప్రభుత్వంపైవుంది. కాబట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యీవిషయంలో శ్రద్ధ తీసుకొని వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు

భువనగిరి పౌరుల ఔదార్యం

భువనగిరి, జన 19

గృహనిర్మాణ సహాయార్థం నల్లగొండజిల్లా పరిషత్తు యీమధ్య భువనగిరి నేషనల్ హాట్స్ యూనియన్‌కు రు. 2400 గ్రాంటు నిచ్చింది. ఇచ్చుట 115 గృహాలున్నవి. పరిషత్తు గ్రాంటు 78 గురికి ఇచ్చింది. కాని హాట్స్ యూనియన్ జనవరి 8 న శ్రీ పాదరాజు హన్మంతరావు అధ్యక్షతన సమావేశమై పరిషత్తు ఇచ్చిన మొత్తము 78 గురికి పంచిన ఎవరికి సరిపోదని, కనుక ఈమొత్తంను 30మందికే ఇవ్వాలని. ఆతర్వాత మిగతవారికి యత్నించాలని తీర్మానించింది. ఆ ప్రకారము ఆదేరోజు సభ్యుల అనుమతితో చీటీలు వేసి ఎవరెవరికి సహాయ మందజేయాలో నిర్ణయంచేశారు.

ఉన్ని వస్త్రాలకు రంగులు వేసే కొత్త పద్ధతి

లండన్, జనవరి 19

ఉన్నితో అల్లే దుస్తులకూ, వస్త్రాలకూ పలు రంగులు అద్దే కొత్త పద్ధతిని స్కాట్లాండ్‌లోని కలర్ కాస్ట్ లిమిటెడ్ రూపొందించినది.

ఈ కొత్త పద్ధతిలో ఒకే ఒక ఉడుపునకు 30-40 రంగులు అద్దకం చేయవచ్చు. ఒక్కొక్క రంగుకు ఒక్కో పోగువాడే పద్ధతి ఇప్పుడు అమలులో ఉన్నది. ఈ పద్ధతిలో ఏడెనిమిది రంగులు మాత్రమే వచ్చే వీలుంటుంది.

ఇప్పటి కొత్త పద్ధతిలో నూలులోని ప్రతి పోగుకూ అయిదారు రంగులు వేయవచ్చు. కావాలంటే ఎన్ని రంగులలోనైనా తయారు చేసుకోవచ్చు దుస్తులను. దాదాపు ఏ సంవత్సరం పరిశోధనల ఫలితంగా రూపొందినది ఈ పద్ధతి. ఒకసారి తయారయిన మాదిరి ఉడుపు ఇంకోసారి తయారు కాదు. ఈ పద్ధతిలోని ప్రత్యేకత అది.

మహబూబ్‌నగర్‌లో సినిమా హాళ్ళ పరిస్థితి

మహబూబ్‌నగర్, జన 19

జిల్లా కేంద్రమగు మహబూబు నగర పట్టణములోగల నాలుగుసినిమా హాళ్ళ పరిస్థితిఅధ్వాన్నముగా యుంది. హాళ్ళలో సినిమా చూచే ప్రేక్షకులు ఎంతో ఇబ్బంది పడుచున్నారు.

సినిమాహాలు సమీపమందే మూత్రశాలలు అనారోగ్యమునకు హేతువుగా నున్నవి. అధికారులు ఈ విషయంలో తగిన శ్రద్ధవహించక పోవటము చాలా చిత్రముగా నున్నది. ప్రేక్షకులకు విసుగు పుట్టించే ధ్వనితో ఈ హాళ్ళలో ప్రదర్శనానికి ముందు రికార్డింగ్ ప్రారంభమౌతుంది. ఈ ధ్వని సహించరానిదై యున్నది. ప్రతి చిన్న విషయములోను ప్రేక్షకుడు ఇబ్బంది పడుచున్న ఈ పట్టణములో సినిమా హాళ్ళు ఎన్నడు సంస్కరించబడుతాయో తెలియకుండా ఉన్నది.

(మా. వి)

మోతుగుండం విశ్వేశ్వరయ్య

ఉపన్యాసాల పరంపరలో ప్రొఫెసర్ సి. ఎస్. పటేల్ టౌన్‌హాల్‌నందు జనవరి23, 24, 25 తేదీలందు సాయంత్రం 5-30 గంటలకు ఉపన్యసిస్తారు

ఆంధ్రప్రదేశ్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వజ్రోత్సవాలు

ఫిబ్రవరి ఆఖరు వారంలో జరుగుతవి.



నూతన ఆర్థిక సహాయం : ఇటీవల వాతకోతలు ముగిసిన ఆరు ఒడంబడికల ప్రకారం అమెరికా నుంచి ఇండియాకు మరొక 11 కోట్ల 40 లక్షల డాలర్ల (54 కోట్ల రూపాయలు) ఋణాలు లభించగలవు. ఈ సందర్భంగా న్యూఢిల్లీలో జరిగిన ఒక ఉత్సవంలో అమెరికా డెవలప్‌మెంటు లోన్ ఫండు శాఖకు మేనేజింగ్ డైరెక్టరు వాన్స్ బ్రాండ్ ఒడంబడికలమీద సంతకాలు చేస్తున్నారు. ఆర్థిక మంత్రి మొరార్జీ దేశాయ్, ఆర్థికశాఖ కార్యదర్శి ఎల్. కె. ఝా తదితర అధికారులూ చిత్రంలో వున్నారు.

లండనులో భారత రిపబ్లిక్ ఉత్సవ విందు

లండన్, జన 19

గ్రేట్ బ్రిటన్ భారత పత్రికా రచయితలు భారత రిపబ్లిక్ దినోత్సవం సందర్భంలో లండన్‌లో జనవరి 25 వ తేదీన విందు చేస్తారు. బ్రిటిష్ ప్రభుత్వ సైన్సు మంత్రి హెయిల్ షామ్ విందులో పాల్గొని భారత దేశానికి టోస్టు ప్రతిపాదించుతారు. లేబర్, లిబరల్ పార్టీల ప్రతినిధులు బలపరచుతారు. లండన్‌లోని డెప్యూటి హైకమీషనరు శ్రీ టి.ఎన్. కౌల్ సమాధానం చెప్తారు.

నాగార్జునసాగర్ కృష్ణా క్లబ్బు సహాయార్థం నాటక ప్రదర్శనలు

నాగార్జునసాగర్, జన 19

నాగార్జునసాగర్ డామ్‌వద్ద ఉత్తర విజయపురి కృష్ణా క్లబ్ ఆవరణంలో జనవరి 7న క్లబ్ సహాయార్థం శ్రీ విశ్వనాథకవిరాజుగారి "దొంగవాటకం" డాక్టర్ చంద్రశేఖరంగారి "భలేపెళ్లాం" "నాటకహింస" అను నాటికలను ప్రదర్శించారు. యీ సందర్భమున అధ్యక్షత వహించిన డాం ముఖ్య ఇంజినీర్ శ్రీ జఫర్ అలి క్లబ్ వైజ్ఞానిక కార్యక్రమాలను శ్లాఘించి డాక్టరు చంద్రశేఖరంగారిని వారిబృందమును పై నాటక ప్రదర్శనము లిచ్చినందుకు అభినందించారు.

ఖాదీబోర్డుచే కంచర, వడ్రంగి పరిశ్రమలకు ధనసహాయం

హైద్రాబాదు, జన 19

ఆంధ్రప్రదేశ్ ఖాదీ గ్రామోద్యోగ సంఘం 1959 60 సంవత్సరంలో రూ. 10,220 లు ఋణముగాను రూ. 10,120 లు గ్రాంటుగాను కర్నూలు జిల్లా కంచర కంచర, వడ్రంగి పారిశ్రామిక ఉత్పత్తి సహకార సంస్థకు ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పుటకు మంజూరి చేసింది. ఒక్క కేంద్రముమాత్రం గత సంవత్సరంలో సొమ్మును కోల్పోయింది. ఈ పరిశ్రమకు సహాయం చేయవలసిన అవసరం బాగా వున్నట్లు తోచుచున్నది. ఈ పరిశ్రమ అభివృద్ధి చెందడానికి సహాయంపొంద తగిన స్థితిలో వున్నది.

గుడివాడలో శతావధాని కవిరాజు వర్ధంతి

గుడివాడ, జనవరి 19

నిన్న ఉదయము ఇ ఎఫ్.జి యం. హైస్కూలులో శతావధాని, కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరిగారి వర్ధంత్యుత్సవము జరిగింది. సభకు హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. సి. జ్ఞానానందంగారు అధ్యక్షత వహించారు. శ్రీ కోగంటి దుర్గామల్లికార్జునరావుగారు శ్రీ రామస్వామి చౌదరిగారి జీవిత విశేషములను గురించి ఉపన్యసించారు.

సీతాఫలమండి విద్యార్థి సంఘ గ్రంథాలయ వార్షికోత్సవం

సికింద్రాబాద్, జనవరి 19

సీతాఫలమండిలోని విద్యార్థి సంఘ గ్రంథాలయ ద్వితీయ వార్షికోత్సవం యిటీవల జరిగింది శ్రీ ఎ. లక్ష్మయ్య కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. బాల బాలికలు, యువకులు యీ సందర్భములో జరిగిన సాంస్కృతిక వినోద కార్యక్రమాలలో పాల్గొన్నారు. విద్యార్థి సంఘ అధ్యక్షులు అతిథి సభికులకు స్వాగతం చెప్పారు. శ్రీ ఎం. రఘునాథ్ వందన సమర్పణ చేశారు.

కొలంబియా నదీజలాల అభివృద్ధి

అమెరికా, కెనడాలఉమ్మడిపథకం

న్యూయార్కు, జన 19

విశాలమయిన కొలంబియా నదీలోయ అభివృద్ధికి అమెరికా కెనడా దేశాలు ఉమ్మడిగా కృషిచేయడానికి అంగీకరించినది. 15 సంవత్సరాలపాటు పరిశీలనలు, సంప్రదింపులు జరిపిన మీదట ఈ రెండు దేశాలూ ఇందుకు అంగీకరించాయి. ఈ నదీలోయ ప్రాంతం అమెరికాలో వాషింగ్టన్, ఇడాహో, మొంటానా, రాష్ట్రాలకు కెనడాలో బ్రిటిష్ కొలంబియా రాష్ట్రానికి వ్యాపించి ఉన్నది. ఈఅభివృద్ధి పథకానికి 115,90,00,000 డాలర్లు ఖర్చుఅవుతుంది.

ఇప్పుడు కుదిరిన ఒప్పందం అధారంగా ఒక ఒడంబడిక చేసుకొంటారు. ఈ ఒడంబడికను అమెరికా సెనేటు, కెనడా పార్లమెంటు ధృవపరచాలి. ఈ పథకం క్రిందనే అనేక ఆనకట్టలు, కొలంబియా మహానదీ జలాలను విని యోగానికి తేలసి ఉంటుంది. దీనికి అమెరికా 45,90 00,000 డాలర్లు ఆనకట్టల నిర్మాణానికి, కరెంటు తీగెలు వేయటానికి, విద్యుచ్ఛక్తి ఉత్పాదన కేంద్రాల నిర్మాణానికి పెట్టుబడి పెడుతుంది. 1995 నాటికి అమెరికా పెట్టే ఖర్చు 75,65.00,000 డాలర్లు అవుతుంది.

కెనడా తన వంతు 40,25,00,000 డాలర్లు 1970 నాటికి ఖర్చు పెడుతుంది. కెనడా మూడు ఆనకట్టలు, కరెంటు తీగెలు ఇప్పటి రిజర్వాయర్ల విస్తరణ చేయవలసి వుంటుంది.

ఈ ఇరుదేశ సహకార పథకం వల్ల ఉభయదేశాలకు చాల లాభదాయకమవుతుంది. అమెరికాకు వరదల బాధ తప్పిపోవటమేగాక విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పెరుగుతుంది. కెనడానిర్మించే మూడు ఆనకట్టలు ఆ విధంగా అమెరికాకు ఉపయోగ పడతాయి. ఇందుకుబదులుగా అమెరికా కెనడాకు 6,40,00,000 డాలర్లు చెల్లిస్తుంది. ఈ మొత్తాన్ని కెనడా ఏ రూపంలో కోరితే ఆ రూపములో 60ఏండ్లలో అమెరికాఇస్తుంది. అమెరికా మొంటానా రాష్ట్రంలో నిర్మించే లిబ్బీ డామ్‌వల్ల ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తి కావాలని కెనడా కోరింది.

వంటల అభివృద్ధి చౌకగా విద్యుచ్ఛక్తి విరివిగా లభింప జేయటం ఈ సహకార పథక లక్ష్యం. వరదలబాధా నివారణ రెండు దేశాలకు బరుగుతుంది.

లండనులో జనాభా లెక్కలు

లండన్, జనవరి 19

బ్రిటన్‌లో జనాభా లెక్కల సేకరణ సందర్భంలో సేకరించే వివరాలు సరిగ్గా ఉన్నదీ లేనిదీ సరిచూడడానికి మొదటిసారిగా ఈయేడు కమ్ప్యూటర్‌ను వాడనున్నారు. ఈ వివరాల సేకరణపని ఏప్రిల్ 23వతేదీన ప్రారంభ మవుతుంది. 1951 జనాభా లెక్కలలోకంటే దాదాపు30,00,000 ఎక్కువమంది వివరాలను యీ యేడు సేకరిస్తారు. కమ్ప్యూటర్ సహాయంతో యీలెక్కలపనికి పౌ 30,00,000 లు అంటే జనాభాలో సగటున ఒక్కొక్కరికి 1 షిల్లింగు ఖర్చవుతుంది ఇదివరకటి లెక్కల మాదిరి చాలా ప్రశ్నలకు నూటికి 90 మంది జవాబులు చెప్పవలసిన అవసరం ఈ యేడు ఉండదు. నూటికి 10 మంది మాత్రమే ప్రశ్నలన్నింటికి జవాబుగా భోగట్టా ఇవ్వవలసి ఉంటుంది.

17 వ సంయుక్త వారము
రిపబ్లిక్ ఫిలిమ్స్ కార్పొరేషన్స్
కోహినూర్
తా॥ దిలీప్‌కుమార్, మీనాకుమారి,
సంగీతం: నౌషాద్.
అశోక్ హైద్రాబాద్
అజంతా సికింద్రాబాద్
ఆటలు: 3-15, 6-15, 9-45 గం॥
భగవాన్‌దాస్ లక్ష్మీచంద్, సికింద్రాబాద్ వారి ద్వారా విడుదల.
(Trupix)

11 వ వారము
అంజలి పిక్చర్స్
ఋణానుబంధం తెలుగు
రహత్ మహల్
ముషీరాబాద్.
ఆటలు: 2-30, 6-00, 9-30.
—ఈస్టుఇండియా విడుదల.
Trupix

నేడే చూడండి: 4 వ సంయుక్త వారము నేడే చూడండి!

గొప్పవదకల పత్రికాధిపతి రావుబహదూరు వెంకట్రామయ్య తప్పుతడకల అమ్మపారిశ్రామికుడు వెంగళప్ప.
అన్నపూర్ణా వారి
వెలుగునీడలు
నాగేశ్వరరావు, సావిత్రి, రేలంగి, గిరిజ, రంగారావు.
ఈ రోజు 3 ఆటలు: 2-15, 6-00, 9-30.

దీపక్- హైద్రాబాద్. ప్యారడైజ్- సికింద్రాబాద్. శ్రీనివాస్- వరంగల్.
—నవయుగ రిలీజ్.

నేడే రాత్రి నేటి రాత్రి

దశావతారములలో శ్రీరామావతారము యొక్క మాహాత్మ్యము పురాణ ప్రసిద్ధమైనది. దుష్టశిక్షణ శిష్టరక్షణకు శ్రీరామచంద్రునిమహత్తు అద్భుతమైనది పురాణ ప్రసిద్ధమైన మహత్తర కృత్యముల తప్పక దర్శించండి.
ఎన్. ఎ. టి. వారి:
సీతారామ కళ్యాణం
(తెలుగు)
తా॥ ఎన్. టి. రామారావు, కాంతారావు, సరోజాదేవి, గుమ్మడి, జగ్గయ్య, నాగయ్య.
నిర్మాత: ఎన్. త్రివిక్రమరావు.
కమల్ రాజేశ్వర్
హైద్రాబాద్. సికింద్రాబాద్.
నేడు ఆటలు: 2-0; 5-45; 9-30 గం॥
మరియు రాజరాజేశ్వరి సుందర్ హనుమాన్
వరంగల్. ఖమ్మం. రాయచూర్.
(TRUPIX) —ఈస్టు ఇండియా విడుదల.

25 వ వారము

అశేష ప్రజాసీకమును తన్మయులజేయు అసమాన చిత్రము.
ఇంపైన సంగీతము, అద్భుతమైన నృత్యములుగల గొప్ప గాథ.

కె. ఆసిఫ్స్ మొగల్-ఎ-ఆజం

సంగీతం: నౌషాద్.

ప్యాలెస్ హైద్రాబాదు

ప్రతిరోజు శో ఆటలు: 2-30, 6-15 మరియు 9-45 గం॥

మరియు 11 వ వారము: పౌరంగాబాద్, 13 వ వారము: నిజామాబాద్,
14 వ వారం: నాందేడ్, జాల్నా మరియు లాతూర్,
12 వ వారము: గుల్బర్గా మరియు రాయ్‌చూర్,
2 వ వారము: మహబూబ్‌నగర్.

(Bahar) —కె మినీ విడుదల.

విజయవంతమైన 4 వ సంయుక్త వారము

కుటుంబములకు ఉత్తేజపూరితమైన సాంఘిక చిత్రము.

ఎ. వి. ఎమ్స్. సాంఘికచిత్రము.

బీం ద్యా

(హిందీ)

తా॥ బాలరాజ్ సహాని, పద్మిని, జగ్‌దీప్, డేవిడ్, ఓం ప్రకాష్, మినోముంతాజ్.

ప్రభాత్ హైద్రాబాద్. అలంకార్ సికింద్రాబాద్.

ఆటలు: 2-45, 6-15, 9-30

(Bahar) —కర్నాటక్ ఫిలిమ్స్ లిమిటెడ్ విడుదల.

8 వ సంయుక వారము!

సంగీతా వారి

మామకు త అల్లుడు

సాగర్ హైద్రాబాద్ మనోహర్ సికింద్రాబాద్

ఆటలు: 3-0, 6-15 మరియు 9-30 గం॥

మరియు పిక్చర్ ప్యాలెస్- నిజామాబాద్.

నిటీ- రాయ్‌చూర్. భారత్- మహబూబ్‌నగర్.

(Trupix) —విజయ విడుదల.

12 వ మహత్తర వారము

ఈగల్ ఫిలిమ్స్

సింగపూర్

తా: పద్మిని కపూర్, పద్మిని, మెరియామన్నెడె, కె ఎన్ సింగ్.

సంగీతం:

శంకర్ జైకిషన్.

రాయల్ హైద్రాబాదు.

ఆటలు: 3 30, 6-30, 9-30

—మహేశ్వరి పిక్చర్స్ విడుదల

6 వ సంయుక్త వారము

రూప్‌కళా పిక్చర్స్:

శ్రీమాన్ సత్యవాది

తా: రాజ్‌కపూర్, షకిల, సంగీతం: దత్తారామ్

జమ్‌ఖుడ్ హైద్రాబాద్.

జియా- మల్లేపల్లి.

ఆటలు: 3 3-30, 6-30, 9-30 గం॥

—మ్యూజికల్ ఫిలిమ్స్ విడుదల.

(Trupix)

రాకపోకలు

ఆరోగ్య వైద్య శాఖామంత్రి శ్రీ పి. వి. జి. రాజు జనవరి 21 వ తేదీన బయల్దేరి విమానములో విశాఖపట్నం వెళ్లి అక్కడనుంచి విజయనగరంవస్తాటంచి, 25 వ తేదీ విమానంలో తిరిగి రాజధానికి వస్తారు.

ప్రణాళికా శాఖ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి జనవరి 19 వ తేదీ సా॥ 4-30 గంటలకుబయలుదేరి కృష్ణా జిల్లా చిరువూరు వెడతారు. అక్కడ నుంచి నెమలికికూడా వెళ్ళి అదేరోజు రాత్రి 11-30 గంటలకు రాజధానికి చేరుకుంటారు.

ఎక్సైజు లఘు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ జనవరి 24 వ తేదీన ఢిల్లీకి బయలుదేరి వెడతారు. తరువాత ఫరీదాబాదుకు కూడా వెళ్లి జనవరి 28 న నగరానికి తిరిగివస్తారు. ఆయన మళ్ళీ జనవరి 29 న ఢిల్లీకిబయలుదేరుతారు. అక్కడ నుంచి అమృతసర్, బటాలా, జలందర్‌లకు వెళ్ళి ఫిబ్రవరి 5 న హైద్రాబాదుకు చేరుకుంటారు.

ధర్మాదాయాలు, సహకార శాఖల మంత్రి శ్రీ కట్లూరి చంద్రమౌళి. జనవరి 24 వ తేదీ సా॥ 4-35 గంటలకు బయలుదేరి రాజమండ్రి వెళ్లి అక్కడ నుంచి అంతర్వేదికి వెడతారు. తరువాత విజయవాడ, శ్రీశైలంలకు కూడ వెళ్ళి జనవరి 31 వ తేదీ ఉదయము 5-50 గంటలకు రాజధానికి చేరుకుంటారు.

ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య జనవరి 25 వ తేదీ మధ్యాహ్నము 2 గంటలకు బయలుదేరి, సూర్యాపేట, కూసుమంచి, నేలకొండపల్లిల మార్గముగా ఖమ్మం జిల్లా గోకినేపల్లి వెడవారు. అచ్చట జిల్లా విద్యార్థిమహాసభలో పాల్గొని అదేరాత్రి నగరానికి తిరిగివస్తారు.

ముఖ్యమంత్రి తిరిగి జనవరి 27 వ తేదీ ఉదయం 6 గంటలకు బయలుదేరి వరంగల్, పరకాల మార్గంగా కరీంనగరం జిల్లా మహాదేవ్‌పూర్ వెళ్ళి అదేరోజు రాత్రి రాజధానికి వస్తారు.

ఆయన ఆమర్నాడు మధ్యాహ్నం 1-30 గంటలకు కారులో బయలుదేరి నల్గొండ జిల్లా జనగామ వెడతారు అచ్చట చేనేతపనివారల పారిశ్రామిక గృహ నిర్మాణ కాలనీకి ప్రారంభోత్సవం జరిపి అదే రాత్రికి హైద్రాబాద్‌కు చేరుకుంటారు.

తిరిగి జనవరి 29వ తేదీ ఉ॥ 10.05 గంటలకు విమానములో మదరాసుకు బయలుదేరుతారు. కాళహస్తి, తిరుమలై, తిరుపతి, కాట్పాడి నగర్, చిత్తూరు, కోడూరు, రాజంపేట,కడప, పులివెందల, హిందూపురం (అనంతపురం జిల్లా), బెంగుళూరులలో పర్యటించి ఫిబ్రవరి 2 వ తేదీ సా॥ 4-45 గంటలకు విమానములో హైద్రాబాద్‌కు చేర్తారు.

ఆహార, వ్యవసాయ, కార్మిక శాఖలమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి, జనవరి 23వ తేదీన బైలుదేరి ఢిల్లీ వెడతారు. 27న నగరానికి తిరిగివస్తారు.

ఆయన జనవరి 29న బొంబాయి వెళ్లి జనవరి 31న రాజధానికి చేరుకుంటారు.

సింగరేణి కాలరీసు బొగ్గు ఉత్పత్తి పెరుగుదల

హైద్రాబాద్, జనవరి 19

సింగరేణి కాలరీసు పాలక వర్గం సాలుసరి బొగ్గు ఉత్పత్తి విషయంలో పెట్టుకొన్న గమ్యస్థానం 266 మిలియన్ టన్నులు బొగ్గు 1961 మార్చి నాటికి ఉత్పత్తి కాగలదని అధికారరీత్యా తెలుస్తున్నది. కాలరీసులో బొగ్గు ఉత్పత్తి ఉచ్చస్థితిలోకి వచ్చింది. ఉదాహరణకు 1960 లో 2,13,766 టన్నులు బొగ్గు ఉత్పత్తి కావడం యిక్కడ జరిగే కృషిలో ఒక పెద్ద పురోగమన సూచన ఉన్నట్లుగా భావించవచ్చు.

శ్రీ చారణాని బ్రహ్మయ్యశాస్త్రి స్మారక సభ

పామర్రు, జనవరి 19

భారత సమితి అధ్వర్యమున ఇటీవల శ్రీ దత్తాత్రేయ విద్యాలయములో సంగీత విద్వాంసులయిన శ్రీ చారణాని బ్రహ్మయ్యశాస్త్రి గారి స్మారక సభ జరిగినది. శ్రీ టి. వీరాంజనేయులు గారు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కోగంటి దుర్గామల్లి కార్జునరావు, చాగంటి శరభయ్య శ్రీ బ్రహ్మయ్యశాస్త్రి దివంగతులైనందులకు తమ విచారమును వెలిబుచ్చుతు సంతాప తీర్మానమును చేశారు.

శాసనసభ ఓటర్ల జాబితాల పునఃపరిశీలన

1961 కార్యక్రమం

హైద్రాబాద్, జన 19

మన రాష్ట్రంలో 1961 వ సంవత్సరానికి శాసనసభ ఓటర్ల జాబితాల వార్షిక పునఃపరిశీలన కార్యక్రమం 1961 జనవరి 2వ తేదీన ఆరంభమైంది.

1950 వ సంవత్సరపు ప్రజా ప్రాతినిధ్యచట్టం 16వ సెక్షను క్రింద అనర్హుడుగా ప్రకటింపబడకుండా వుండి, ఏదేని నియోజకవర్గంలో సాధారణముగా నివసిస్తూ వుండి, 1961 జనవరి 1 వ తేదీనాటికి 21 సంవత్సరాల వయస్సు వున్న ప్రతి వ్యక్తికీ ఈ సంవత్సరంలో అతడు నివసిస్తున్న నియోజకవర్గం ఓటర్ల జాబితాలో తనపేరును నమోదు చేయించుకోవడానికి అర్హత వుంటుంది. ఎవరైనా వ్యక్తి ఏదేనా నియోజకవర్గంలో స్వంతఇల్లు ఉన్నంత మాత్రాన లేదా అక్కడ అతని అధీనములో ఒక గృహం వున్నంత మాత్రంచేత అతని పేరును అక్కడి ఓటర్ల జాబితాలో చేర్పించుకోడానికి అర్హత వుండదు. అతడు ఎక్కడి జాబితాలలోనైతే తన పేరును చేర్పించదలుచుకుంటాడో ఆ ప్రాంతములో సాధారణంగా నివసిస్తూ వుండటము అవసరం.

ప్రతి జిల్లాలోనూ కొన్ని నిర్ణీత శాసనసభ నియోజకవర్గాలలో ఓటర్ల జాబితాలు విస్తృతంగా పునఃపరిశీలింపబడుతాయి. పోతే మిగిలిన నియోజకవర్గాలలో యీ పని సాధారణ ప్రాతిపదికపై జరుగుతుంది. విస్తృతంగా పునఃపరిశీలన జరిగే నియోజకవర్గాలలో సమాచార సేకరణోద్యోగులు ఇంటింటికీ వెళ్ళి అవసరమైన భోగట్టా సేకరించి ఓటర్ల జాబితాలు సిద్ధం చేస్తారు. సాధారణముగా పునఃపరిశీలన జరిగే నియోజకవర్గాలలో ఇంటింటికీ వెళ్ళి సమాచారం సేకరించడం జరుగదు. మరణాలను నమోదుచేసే రిజిస్టర్ల ఆధారముగానూ, ఇంకా ఇతర లభ్యమైన సమాచారం ఆధారంగానూ ప్రస్తుత జాబితాలకు చేర్పులు, మార్పుల పట్టికలు తయారు చేయబడతాయి.

తోళ్ల పరిశ్రమకు ప్రభుత్వ సహకారం

8 వ ప్రణాళికలో రు. 1 కోటి మినహాయింపు

హైద్రాబాద్, జనవరి 19

రాష్ట్రంలో తోళ్ళపరిశ్రమను అభివృద్ధి అయ్యేందుకు వీలుగా ఒకసలహా సంఘాన్ని నియమించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆలోచిస్తున్నది. మూడవ పంచవర్ష ప్రణాళికలో యీ పరిశ్రమను ప్రోత్సహించేమిత్తం ఒక కోటి రూపాయలు కేటాయించబడినట్లు తెలుస్తున్నది.

11 వ సంయుక్త వారము

ఎస్. పి. పిక్చర్స్:

జాలీనోట్

తా: దేవానంద్, మధుబాల, హెలెన్,

దిల్‌షాద్- హైద్రాబాద్

ఆటలు: 3-15, 6-15, 9-30.

నేటి నుండి:

శాయ్ టాకీస్- బొల్లారమ్.

—రూపం పిక్చర్స్ విడుదల.

(Trupix)

నగర వార్తలు

సచ్చిదానందాశ్రమ వార్షికోత్సవాలు

ముషీరాబాదు శ్రీ సచ్చిదానందాశ్రమ చతుర్థ వార్షికోత్సవాలు యీ నెల 21నుంచి 25వరకు జరుగుతాయి. యలమంచిలి రాధాకృష్ణాశ్రమస్థాపకులు శ్రీమతి గౌడుజోగమాంబ కార్యక్రమాలకు అధ్యక్షత వహిస్తారు. గీతాపారాయణం, భాష్యప్రవచనం, ఉపన్యాసాలు యీ సందర్భములో నిత్యమూ యేర్పాటు చేయబడ్డాయి. తిరుప్పావై వేదాన్త గోష్ఠులు శ్రీ వైష్ణవ మహాసభా పక్షమున ఈ సంవత్సరము తిరుప్పావై కాలక్షేప గోష్ఠులు జంటనగరాలలోని జిజ్ఞాసులందరికి అందుబాటులో యుండాలనే ఆకాంక్షతో విస్తృత కార్యక్రమముతో ఏర్పాటు చేయబడినవి:

శికింద్రాబాదులో శ్రీ సముద్రాల నృసింహాచార్యులు, సీతారాంబాగులో ధర్మన సార్వభౌమ. తిరుపతి టి. సుదర్శనాచార్యులు రామమందిరము గౌలీగూడాలో శ్రీ సత్సంప్రదాయ ప్రచారక అచ్చి వేంకట నృసింహాచార్యులు అను ముగ్గురు మూడు ప్రాంతాలలో తిరుప్పావు కాలక్షేపము సాయించిరి

పెన్‌షన్‌ల చెల్లింపు

1961 జనవరి 21, 22 వ తేదీలలో సెలవు కాబట్టి, జనవరి 21 వ తేదీన జరుగవలసిన చెల్లింపులు, లోగడ ప్రకటించినట్టుగా జనవరి 22 వ తేదీనగాక జనవరి 23 వ తేదీన చెల్లింపబడుతాయని హైద్రాబాదులోని పెన్‌షన్‌ల చెల్లింపు కార్యాలయం ఇన్‌ఛార్జి అధికారి ప్రకటిస్తున్నారు.

మహిళా దినోత్సవం

భారత ప్రణాళికా వార సందర్భములో నేడు సాయంత్రము రాష్ట్ర సాంఘికసంక్షేమశాఖామంత్రిణి శ్రీమతి మాసూమా బేగం అధ్యక్షతన బరకత్‌పురా ఆంధ్ర యువతీమండలి హాలులో మహిళా దినోత్సవసభ జరుగుతుంది.

ప్రజాపార్టీ

ఆంధ్రప్రదేశ్ ప్రజాపార్టీ కార్యవర్గ సమావేశము యీనెల 29న కాకినాడలో జరుగుతుంది. సమావేశంలో పార్టీ వార్షికసభ యేర్పాట్లను గురించి చర్చలు సాగుతాయి.

కార్మిక వివాదాలు

హైద్రాబాద్, జనవరి 19

గుంటూరు జిల్లా పెదగొట్టిపాడు ఏపిజి. 2816 వ నెంబరు బస్సు యజమాని శ్రీ కాటూరి తిరుపతయ్యకీ, బస్సు కండక్టరు శ్రీ అడపా అక్కేశ్వరరావుకి మధ్య ఉద్యోగంనుంచి అతని తొలగింపు విషయంలో ఏర్పడిన పారిశ్రామిక వివాదం పరిష్కారం నిమిత్తం గుంటూరులోని కార్మిక న్యాయస్థానానికి నివేదింపబడింది. ఈ వ్యవహారంలో గుంటూరు జిల్లా మోటారు పనివారల సంఘం శ్రీ అక్కేశ్వరరావుకు ప్రాతినిధ్యం వహిస్తున్నది.

గుంటూరు సంగడిగుంట స్టార్ ట్రాన్స్‌పోర్టు యజమానులకూ, మొహమ్మద్ ఇసాక్ అనే పనివాడికి మధ్య అతడిని ఉద్యోగంనుంచి తొలగించిన విషయంలో ఏర్పడిన పారిశ్రామిక వివాదం పరిష్కారార్థంపై న్యాయస్థానానికి నివేదింపబడింది. ఈ వ్యవహారంలో పొన్నూరు మోటారు పనివారల సంఘం శ్రీ ఇసాక్‌కు ప్రాతినిధ్యంవహిస్తున్నది.

గుంటూరు జిల్లా చిలకలూరిపేట ఎపిజి. 2346 వ నెంబరు బస్సు యజమానులు శ్రీయుతులు దగ్గుపాటి నాయుడమ్మ, భాస్కరరావు గారలకూ, వి. సాంబశివరావు అనే పనివాడికి మధ్య పనినుంచి అతనిని తొలగించిన విషయంలో ఏర్పడిన వివాదం పరిష్కారం కొరకు ఇదే న్యాయస్థానానికి నివేదింపబడింది. ఈ వ్యవహారంలో గుంటూరుజిల్లా మోటారు పనివారల సంఘం శ్రీ సాంబశివరావుకు ప్రాతినిధ్యం వహిస్తున్నది.

చీరాల బస్సు యజమాని శ్రీ ఘంటా కృష్ణారావుకు, గుంటూరు జిల్లా మోటారు వర్కర్ల సంఘానికి చెందిన అబ్దుల్ భాదర్‌కూ పనినుంచి తొలగించినందుకు వివాదం ఏర్పడగా, తీర్పునై గుంటూరులోని కార్మిక న్యాయస్థానానికి పంపారు.

చిలకలూరిపేట ఎపిజి. 2512 నెంబరు బస్సుయజమాని శ్రీ దగ్గుపాటి మల్లికార్జునరావుకూ, గుంటూరుజిల్లా మోటారు వర్కర్ల సంఘానికి చెందిన కండక్టరు శ్రీ సూరెడ్డి సత్యనారాయణకూ పనినుంచి తొలగించినందుకు వివాదం ఏర్పడగా, తీర్పుకు కార్మిక న్యాయస్థానానికి పంపారు.

లేఖావళి

దేవరకొండ తాలూకా హరిజనుల దుస్థితి

ఆర్యా!

దేవరకొండ తాలూకా చాలా వెనుకబడిన ప్రాంతము. దాదాపు 15 సంవత్సరములనుండి ప్రభుత్వమువారిచ్చిన పోరంబోకు, భారిజ్ భూతా, తక్కీలాబంచిరాయి హరిజనులు నేద్యము చేస్తున్నారు. ప్రతి సంవత్సరము శిస్తుకూడా చెల్లించుచున్నారు.

కాని గ్రామాలలో ఈ విషయంలో చాలా అన్యాయములుజరుగుతున్నవి. గ్రామోద్యోగులు, ప్రభుత్వోద్యోగులు కలిసి హరిజనులు నేద్యము చేయుబంచిరాయిపై తావానువేస్తామని బెదరించడము పశువులను భూమిమీదికి తోలి పైరు నష్టపరచడము లాంటి అన్యాయములుజరుగుచున్నవి.

కావున ప్రభుత్వమువారు ఈ విషయములో తగినశ్రద్ధ వహించి గ్రామాలలో జరుగు అన్యాయములను అరికట్టి త్వరలో భూముల పట్టాలు మంజూరు చేయగలరని ప్రభుత్వమువారికి విజ్ఞప్తి చేయుచున్నాను.

ఇట్లు
యన్ పుల్లయ్య
శివన్న గూడెం

12-1 61
తా॥ దేవరకొండ

సమాచార కేంద్ర దుస్థితి

ఆర్యా!

ఖానాపూర్ తాలూకాలోగల చిన్న చిన్న గ్రామాలకును మరియు ఖానాపూర్ పంచాయత్ రేడియోలను మరియు కొన్ని పుస్తకములను ఇచ్చి సమాచారములను తెలిచివారు. అన్ని గ్రామాలలోను సరియైన కాలమునకుతెరుచుటచే ప్రజలు కుతూహలముతో వింటూ ఆనందిస్తున్నారు. ఖానాపూర్ తాలూకా కేంద్రమైన సమాచార కేంద్రమునకు అన్నిహంగులకు అరువేల రూపాయలు ఖర్చు చేసినారు కాని రెండు నెలలనుండి కేంద్రమునే మూసివేసినారు. ఈ సమాచార కేంద్రమునకు తెప్పించే దినపత్రికలు జిల్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసు నుంచుతున్నారు. అందు చేత ప్రజలును, విద్యార్థులు ఈ సమాచార కేంద్రమున్న దేకాని మనకేమి లాభములేదని విసుగు చెందుతున్నారు. కనుక ఆంధ్రప్రదేశ్ పౌర సంబంధ సమాచారశాఖ వారు అధిక శ్రద్ధ వహించి సరియైన కాలానికి సమాచార కేంద్రమును ప్రతిరోజు తెరవడానికి ఏర్పాట్లు చేయించగలరని ప్రజలు విజ్ఞప్తి చేయుచున్నారు.

ఇట్లు
టి. నారాయణ
ఖానాపూర్

తే॥ 14-1-61

పంచాయత్ ఎన్నికలు-మద్యపానం

ఆర్యా!

తెలంగాణాలో మొత్తంపదకొండు వందల గ్రామ పంచాయతీల ఎలక్షన్‌లు జరుగుచున్నవి. ప్రతి గ్రామంలోను రెండు పక్షాలతో హోరాహోరుగా పోటీలు జరుగుచున్నవి. గ్రామ పంచాయతీ ఎలక్షన్లకు పార్టీ గుర్తులు తీసివేసినప్పటికి పార్టీ పద్ధతుల మీదనే ప్రచారములు జరుగుచున్నవి. మరియు వర్గ, వర్ణ భేదములతోను ప్రచారములు జరుగుచుండుట చాలా శోచనీయమైన సంగతి.

ఉదాహరణకు యీమధ్య, మెదక్ జిల్లా, తూప్రాన్ గ్రామంలో ఎలక్షన్ జరిగినది. రెండు పక్షాల తరపున ప్రచారములు ఎక్కువగా జరిగినవి. యీసందర్భంలో అమాయకులైన ప్రజలను భయపెట్టుట, కల్లు త్రాగించుట డబ్బు యిచ్చి ఓట్లు కొనుట జరుగుచున్నది. కొట్లాటలకు బెదిరింపులు కూడ జరుగుచున్నవి పరిస్థితులు విషమించుటతో ఎలక్షన్ ఒక రోజు ముందు కర్ఫ్యూ ఆర్డర్ కూడ ప్రవేశపెట్టుట జరిగినది. ఎలక్షన్‌కు జిల్లాలో యున్న బాధ్యతగల చాల మంది జిల్లా నాయకులు పాల్గొని ప్రోత్సహించుట చాల విచిత్రమైన సంగతి. ఈ పద్ధతి చూడగా, ఎక్కువగా ప్రజాసేవకన్న, పదవీ వ్యామోహము ప్రబలముగా పెరుగుచున్నట్లు తెలుస్తున్నది. యీ విధముగా జరుగుటతో ప్రతి గ్రామాదులలోను, గాంధీజి సిద్ధాంతాలతోయున్న, ప్రజాసేవ చేయాలన్న, గ్రామ పెద్దల గతి ఏమి కావాలి? యిదేనా మన నాయకుల సిద్ధాంతాలు. యీ విధముగా జరుగుటలో నానాటికి పెరుగుచున్న పదవీ వ్యామోహాలు దిగజారుతూ యున్ననీతి:- ఒక గ్రామ పంచాయితీకే పదివేల రూపాయలు ఖర్చు అయినట్లు తెలుస్తున్నది.

గాన యిప్పటికైనా పెద్ద పెద్ద పెరుగక అగ్రనాయకులు సావధానముగా ఆలోచించి తగిన క్రమశిక్షణ తీసుకుంటూ గ్రామాలలో యున్న నిజాయితీ పరులకు స్థానాలు కల్పించి, ముందుకు తీసుకురాగలరని ప్రార్థన.

ఇట్లు
యం. సూర్యారావు
జిల్లా సర్వోదయ మండలి మెదక్ జిల్లా
16-7-61

మలకపేట హరిజనుల ఇక్కట్లు

ఆర్యా!

గత 15నుంచి 20 సంవత్సరాలుగా ఉస్మాన్‌గంజ్‌లో నివసిస్తున్న పీడజనులైన మమ్ము గంజ్ యజమానులు వేరేస్థలము చూపిస్తామని వాగ్దానం చేసి అక్కడినుంచి ఖాళీ చేయించినారు. ఆ వాగ్దానంప్రకారము మలక్‌పేటలో వారు చూపిన స్థలములోని వాసముల నేర్పరచుకున్నాము. కాని ఈస్థలము నివాసయోగ్యమైనది కాదు. స్థలమంతటా పెద్ద గుంటలు, ఎత్తుపల్లాలు ఉన్నవి. అంతటా ముక్కుగు నీటికాల్వలు ఉన్నవి. దీనికి తోడు సమీపములో మంచినీటికుళాయిలేదు. ఈ ప్రాంతములో విద్యుద్దీపములు లేకపోవటంతో రాత్రులందు సంచరించటానికే వీలులేదు. మేమిక్కడికి వచ్చినప్పుడు ఉస్మాన్ గంజ్ యజమానులు ఒక్కొక్క కుటుంబమునకు 140 చదరపు గజములు స్థలము ఏర్పరచి రిజిస్టర్ చేయించారు. కాని మునిసిపల్ కార్పొరేషన్ ఉద్యోగులు వచ్చి మా నివాసములను తొలగించ వలసిందిగా వత్తిడిచేసి దాదాపు 8 ఇండ్లను పడగొట్టివెళ్ళియున్నారు. అదియు నుగాక ఉస్మాన్‌గంజ్‌లోయుండు కొన్ని కుటుంబములను అక్కడనే యుంచియున్నారు. వారిని కూడా అక్కడ నుంచివెంటనే మలక్‌పేటకు తరలించుటకు తగుచర్య తీసుకొనవలయును. గనుక మాకు ఇక్కడ ఏర్పాటు చేసిన ఉస్మాన్‌గంజ్ యజమానులు, మునిసిపల్ అధికారులు తగినశ్రద్ధ తీసుకొని మాకు ఈస్థలములో తగిన ఏర్పాట్లు చేయించవలసినదిగా మా ప్రార్థన.

ఇట్లు
జి. రామచందర్

ప్రకటన

1956 కంపెనీల చట్టము క్రింద లిమిటెడ్ రిజిస్టర్డుతో కంపెనీగా రిజిస్టర్ కానున్నట్టి ప్రస్తుతపు కంపెనీ దాని పేరుకు లిమిటెడ్ అనే మాటను చేర్చుకుండగా లయబలిటీ దానిపేరు మార్పుచేయుటకు వీలుగా సికింద్రాబాద్ హోల్‌సేల్ గ్రెయిన్ మర్చంట్స్ అసోసియేషన్ క్రింద ఏర్పాటు కానున్నట్టి దానికి నేరుగా లైసెన్సు కొరకు కేంద్ర ప్రభుత్వమునకు దరఖాస్తు పంపవైనదని 1956 కంపెనీల చట్టపు 25 సెక్షన్ ప్రకారము ఇందు మూలమున నోటీసు యివ్వవైనది.

2. కంపెనీయొక్క ముఖ్యోద్దేశములు దిగువ పేర్కొన బడినవి:-

(ఎ) భారత దేశమంతటా వర్తక వ్యాపారమునకు రక్షణ, సహాయతల సభివృద్ధి చేయుచు, వ్యాపారములోని సాధారణ మరియు ముఖ్య వివరములు, ధాన్యము, చిత్తనములు, అన్ని విధములైన సువాసన ద్రవ్యముల వస్తువులు, ఇతర వాణిజ్య వస్తువులను వ్యాపారము మరియు పైన పేర్కొనబడిన, వాణిజ్య వ్యాపారములకు సంబంధించినట్టి ఉపయోగకరమైన సమాచార సేకరణ చేయుట.

(బి) తగిన ప్రాతినిధ్యముల పొందుటలోను మరియు కంపెనీకి ప్రతినిధుల ఎంపిక చేసి, ప్రభుత్వము, ఖ్యాతి ప్రభుత్వము, ప్రజా సంస్థలు, అర్గనైజేషనులకు ప్రతినిధుల పంపుట.

(సి) అఖిల భారత స్థాయిలో పారిశ్రామిక సంతలు లేక వ్యాపార ప్రదర్శనల ఏర్పాటుచేసి, ప్రచారము చేయుట, లేక అట్టి సంతలు, ప్రదర్శనలు మరియు వ్యాపార సమావేశములలో పాల్గొనుట, అట్టి వ్యాపారులలో సహకారము, అభిలాష కలుగజేయుట.

(డి) ప్రభుత్వము లేక మున్సిపల్ అధికారము లేక ఇతర డిపార్టుమెంటులతో ఏదయిన అగ్రిమెంటులో ప్రవేశించుట, కంపెనీ అవసరమని తలంచే యెడల, ప్రభుత్వశాఖ, లేక అన్ని హక్కుల అధికారములు, తగ్గింపులు, విశేషాధికారములు మున్నగునవి పొందుటలో కంపెనీ ముఖ్యోద్దేశమునకు కారణమై యుండును. ప్రజాహితమైన అభిరుచి కార్యముల కొరకై అట్టి అగ్రిమెంట్లు, హక్కులు అధికారముల పొందదలచి యున్నాము.

మెమొరాండం ముసాయిదా కాపీ మరియు కంపెనీ అసోసియేషన్ ఆర్టికల్స్‌ను సికింద్రాబాద్, హిస్సంగంజ్‌లోని గ్రెయిన్ బజార్ ధర్మశాలలో చూడవచ్చును.

3. ఈ దరఖాస్తుకు ఏ వ్యక్తి, సంస్థ, కంపెనీ లేక కార్పొరేషన్‌లకు ఏ విధమైన అభ్యంతరము వున్న యెడల అట్టివారి [illegible] యీ నోటీసు ప్రచురణ తేదినుండి 30 రోజులలోపున కేంద్ర ప్రభుత్వమునకు, ఉత్తరముద్వారా తెలియపరుచ వలెను. అట్టి ఉత్తరమును సెక్రెటరీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్, కంపెనీలా అడ్మినిస్ట్రేషన్, న్యూఢిల్లీ అడ్రసుకు పంపవలెను.

కార్యదర్శి
ఎం. శ్రీశైలం
సికింద్రాబాద్ హోల్‌సేల్ గ్రెయిన్ మర్చంట్స్ అసోసియేషన్.

తేది. 19-1-1961

చిట్ టెండరు నోటీసు

ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంట్

పనిపేరు:- గుంటూరుజిల్లా, పలనాడు తాలూకా, సిరిగిరిపాడు వద్ద పులిచింతపాయ వాగుకు రిజర్వాయరు నిర్మించుట.

పై నుదహరించిన పనికి సీలువేసిన టెండర్లు "ఎ" క్లాస్ కంట్రాక్టరులనుండి K2 కాంట్రాక్టు ఫారములో శ్రీ విజయవాడ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు (పి. డబ్ల్యు. డి.) వారిచే వారి ఆఫీసులో 21-2-61 తేది సాయంత్రము 4-00 గం॥ వరకు తీసుకొనబడును. మిగత వివరములకు సూపరింటెండింగ్ ఇంజనీర్ వారికి దరఖాస్తుపెట్టి తెలిసికొనవలెను.

(1) టెండరు ఫారము ఖరీదు రు. 10-20/-
(2) ప్రథమ ధరావత్తు రు. 19,000/-
(3) అదనపు ధరావత్తు రు. 19,000/-

టెండరు ఫారములకు దరఖాస్తులకు ఆఖరు తేది: 10-2-61 దరఖాస్తులు మేనేజరు విజయవాడ స్పెషల్ పి.డబ్ల్యు.డి. విజయవాడకు పంపాలి.

సం॥ సి. కృష్ణారెడ్డి,
సూపరింటెండింగ్ ఇంజనీయరు, విజయవాడ, సర్కిల్.

రెండు ఫైనల్ ఆక్షన్‌లు

(1) ఆదివారము తేది 22-1-61 గం॥ 10-00 లకు కళ్లాతో రెండు అంతస్తుల బిల్డింగు నెం. 64 (విఠల్ భవన్) హైదర్ బస్తి శ్రీ సత్యనారాయణ మందిరము వద్ద, సికింద్రాబాదు.

ఇట్టి బిల్డింగు పత్రములు ప్రోడెంషియల్ బ్యాంక్, సికింద్రాబాద్‌లో 5400-00 లో భద్రపరచ నైనవి రిజిస్టరీరోజున ఇప్పించబడును.

(2) ఇదే రోజు పగలు గం॥ 3- 0లకు (కిరాయనామాతోసహా ఇవ్వబడును) ఇంటి నెం. 3442 జాబుఖాన్ స్ట్రీట్, ఘాన్‌మండి, సికింద్రాబాద్.

ఈ రెండు గృహములు అన్ని సౌకర్యాలతో గూడియున్నవి. ఇట్టి వివర ప్రకటనలు వేరే ప్రచురింపబడియున్నవి.

యునైటెడ్ ఆక్షనర్,
ముషీరాబాద్.

నేటి రాత్రి నేటి రాత్రి

పెనుసిలావారి

శ్రీ కృష్ణ పాండవ యుద్ధం

(తెలుగు)

సుభాష్‌టాకీస్ ముషీరాబాద్.

ఆటలు: 3-15, 6-30, 9-30.

(Trupix) —శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

నేడు సా॥ 3-30 గం॥ నుండి విడుదల

హెచ్. ఎల్. కె. ప్రొడక్షన్స్:

లాల్ ఖిలా

తా: బైరాజ్, నిరూపా రాయ్, హెలెన్, తివారి, బి. ఎం. వ్యాస్, సుందర్.

మొగల్ చక్రవర్తి బహదూర్ షా జాఫర్ కాలమున రచింపబడిన రెండు పద్య కావ్యములు.

లిబర్టీ బసీర్‌బాగ్. ప్రకాష్ మంగళ్‌హాట్. మిస్రా సికింద్రాబాద్.

ఆటలు: 3-30, 6-30 మరియు 9-30.

దిలీప్ ఎడ్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publicaiton Limited for the Golconda Printing Press Hyderabad A.P.